ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	586.10 (300.8385)	52,011	52,011
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.66 (4.11)	1971.05	2340.30
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	171.356 (40.3045)	35,818	2,100

చికెన్ ధరలు	లైవ్ : రూ.120	డ్రెస్ : రూ.190	స్కిన్‌లెస్ : రూ.200

పంట వచ్చింది..
ఫ్యాక్టరీ రాలే!



- జిల్లాలో పెరుగుతున్న ఆయిల్‌పామ్ సాగు
- పతంజలి కంపెనీ ఫ్యాక్టరీ నిర్మాణంలో జాప్యం
- అనుముల మండలం కొత్తలూరు వద్ద ప్లాంటు ఏర్పాటుకు సన్నాహాలు
- నెలరోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయనే అంచనా
- జిల్లాలో ప్రారంభమైన ఆయిల్‌పామ్ దిగుబడులు

ఉమ్మడి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగుకు రైతులు మొగ్గు చూపుతుండటంతో ఏటా పంట విస్తీర్ణం పెరుగుతోంది. ఈ ఏడాది నుంచి పంట దిగుబడి కూడా ప్రారంభమైంది. ఆయిల్‌పామ్ సాగును సుస్థిరం చేసేందుకు ప్రతీ ఉమ్మడి జిల్లాలో కనీసం ఒక పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్లాంట్ ఏర్పాటు చేస్తే రైతులకు మార్కెటింగ్ విషయంలో నమ్మకం పెరగడంతో పాటు, సాగుకు ఢోకా ఉండదనే భరోసా కలుగుతుంది. అయితే జిల్లాలో ప్లాంట్ ఏర్పాటుకు పతంజలి సంస్థకు ప్రభుత్వం అనుమతించగా, ఆ సంస్థ ఇప్పటి వరకు దృష్టి సారించలేదు. తాజాగా, అనుముల మండలంలో ప్లాంటు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. ఈ ఏడాది ఆయిల్‌పామ్ దిగుబడులు ప్రారంభమైన నేపథ్యంలో ఫ్యాక్టరీ కూడా అందుబాటులోకి వస్తే రైతులకు ఉపయుక్తంగా ఉంటుందని, అదే సమయంలో ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యం మేరకు ఉమ్మడి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగవుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ● ఆంధ్రజ్యోతిప్రతినిధి, నల్లగొండ

జిల్లాలోని అనుముల మండలం కొత్తలూరు వద్ద పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి పతంజలి సంస్థకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు ప్రారంభించిన మూడేళ్ల కిందే పతంజలి సంస్థకు ప్లాంట్ నిర్మాణానికి ఉద్యానశాఖ అన్ని అనుమతులు మంజూరు చేసింది. అయితే సరైన చోట భూమి అందుబాటులో లేదని, భూముల ధరలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొంటూ ఆ సంస్థ ప్లాంట్ నిర్మాణంలో ఇంత కాలం జాప్యం చేస్తూ వచ్చింది. సుమారు ఏడాది క్రితం నల్లగొండలో జరిగిన 'దిశ' సమావేశంలో అప్పటి ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ప్లాంటు నిర్మాణంలో జాప్యంపై కంపెనీ ప్రతినిధులు, ఉద్యానశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలరోజుల్లోనే ప్లాంట్ ఏర్పాటు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. అయినా ఆ సంస్థ పనులు చేపట్టడంలో అలసత్వం ప్రదర్శించింది. కలెక్టర్ ఇలా త్రిపాఠి పదే పదే సమీక్షించి, ఒత్తిడి తేవడంతో తాజాగా ఆ సంస్థ అనుముల మండలం కొత్తలూరు వద్ద 25 ఎకరాల భూమిని ఫ్యాక్టరీ నిర్మాణానికి కొనుగోలు చేసింది. నాలా కన్వర్షన్ కూడా ఇటీవలే పూర్తయింది. ఈ నెలాఖరు లేదా, వచ్చే నెల రెండో వారంలోగా ప్లాంటు నిర్మాణానికి రాందేవ్‌బాబా, మంత్రులతో శంకుస్థాపన చేయించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. అయితే కొత్తలూరు వద్ద ఎంపికచేసిన స్థలం అంత అనుకూలంగా లేదని, భవిష్యత్‌లో ప్లాంట్ విస్తరణకు అవకాశం ఉండదని, అదేవిధంగా గ్రామం మధ్యలో నుంచి రోడ్డు వెళ్లాల్సి ఉండడం, ఇరుకు రోడ్లు ఉండడంతో లారీల వంటి రవాణావాహనాలు వెళ్లడానికి సైతం ఇబ్బందికరంగా ఉంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఈ మిగతా 8వ పేజీలో...


● నెలరోజుల్లో ప్లాంటు పనులు



కొత్తలూరు వద్ద పతంజలి సంస్థ పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే భూమి కొనుగోలుచేసి, నాలా కన్వర్షన్ కూడా చేయించింది. ఈ నెలలో ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభించేలా ఒత్తిడి తెస్తున్నాం. వచ్చే సీజన్ నాటికి జిల్లాలో ప్లాంట్ అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం ఇక్కడి రైతుల ఆయిల్‌పామ్ గెలలను పతంజలి సంస్థనే కొనుగోలు చేస్తోంది. ఎక్కడా రైతులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ ఏడాది మరో 6వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోటలను విస్తరించాలని లక్ష్యంగా నిర్ధారించాం.

\- పి.అనంతరెడ్డి, జిల్లా ఉద్యాన శాఖాధికారి

గణేశ్ నిమజ్జన
శోభాయాత్రకు సన్నాహాలు



- జిల్లా వ్యాప్తంగా 5,984 విగ్రహాల ప్రతిష్ఠ
- 5న నిమజ్జనానికి అధికారులు ఏర్పాట్లు
- 950మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు
- నిమజ్జన ప్రాంతాల్లో అందుబాటులో గజ ఈతగాళ్లు



నల్లగొండ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా 5న నిర్వహించే గణేశ్ నిమజ్జన శోభాయాత్రకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. జిల్లా వ్యాప్తంగా పోలీస్‌స్టేషన్లలో నమోదైన లెక్కల ప్రకారం 5,984 విగ్రహాలను భక్తులు ప్రతిష్ఠించారు. శోభాయాత్ర సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్‌శాఖ బందోబస్తుతోపాటు రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసింది. భద్రతకు 950మంది పోలీస్ సిబ్బందిని ఎస్పీ నియమించారు. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ పర్యవేక్షణలో అదనపు ఎస్పీ, ఐదుగురు డీఎస్పీలు, 23 మంది సీఐలు, 60మంది ఎస్‌ఐలు, 850 మందికి పైగా ఏఎస్‌ఐలు, కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఏఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొననున్నారు.

సీసీ కెమెరాల పర్యవేక్షణ నడుమ

జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలోని ప్రధాన రహదారులు ముఖ్యంగా నల్లగొండ పట్టణంతో పాటు మిర్యాలగూడ, దేవరకొండ వంటి ప్రధాన పట్టణాల్లో నిమజ్జన శోభాయాత్రను జిల్లా పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ పర్యవేక్షించనుంది. జిల్లా వ్యాప్తంగా పోలీస్‌శాఖ 'నేను సైతం', కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ఏర్పాటు చేసిన సుమారు 1,500 సీసీ టీవీ కెమెరాలను ఆయా పోలీస్‌స్టేషన్లకు ఇప్పటికే అనుసంధానం చేశారు. జిల్లాలోని ప్రధాన నిమజ్జన ప్రాంతాలైన జిల్లా కేంద్రంలోని వల్లభరావు చెరువు, మూసీ, 14వ మైలురాయి, వాడపల్లి, నాగార్జునసాగర్, దయ్యాలగండి, అడవిదేవులపల్లి, కొండభీమనపల్లి, డిండి ప్రాజెక్టుల వద్ద పోలీస్‌శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేయనుంది. అదేవిధంగా పోలీస్ పికెట్లు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. దీంతో పాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచనున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో ఏ ప్రాంతానికైనా 5 నుంచి 10 నిమిషాల వ్యవధిలో చేరుకునేందుకు పెట్రోలింగ్ వాహనాలు, బ్లూకోల్ట్స్ సిబ్బందిని అప్రమత్తం చేయడంతోపాటు పోలీస్ అధికారులు పర్యవేక్షించనున్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా..

నిమజ్జనం జరిగే రోజు ఈనెల 5న జిల్లా కేంద్రంలో ట్రాఫిక్‌కు మిగతా 8వ పేజీలో...



కొండభీమనపల్లి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించాలి

ఎస్పీ శరత్‌చంద్ర పవార్

దేవరకొండ, పెద్దఅడిశర్లపల్లి, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ఈనెల 5న గణేశ్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. బుధవారం దేవరకొండ పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలోని ఘనపురం, కొండభీమనపల్లి, అజ్మాపూర్ చెరువులను ఏఎస్పీ మౌనిక, ఆర్డీవో రమణారెడ్డి, అధికారులతో కలిసి పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణేశ్ శోభయాత్రకు 950 మంది సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలతోపాటు ప్రధాన రహదారుల కెమెరాలను అనుసంధానం చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా కేంద్రంలో కమాండ్ కంట్రోల్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు. దేవరకొండ, కొండభీమనపల్లి, డిండి ప్రాజెక్టుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచామని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సహకరించాలన్నారు. అనంతరం దేవరకొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీచేసి కేసుల వివరాలను సీఐ వెంకట్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల విషయంలో ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి విచారణ నిర్వహించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఆయన వెంట ఆర్డీవో రమణారెడ్డి, ఏఎస్పీ మౌనిక, దేవరకొండ, డిండి రూరల్ సీఐలు వెంకట్‌రెడ్డి, బీసన్న, మునిసిపల్ కమిషనర్ సుదర్శన్, పీఏపల్లి తహసీల్దార్ జయశ్రీ, ఎస్‌ఐ నర్సింహులు, తదితరులు ఉన్నారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

డీఎంహెచ్‌వో శ్రీనివాస్



పోలేపల్లి పల్లె దవాఖానాలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో శ్రీనివాస్

చింతపల్లి, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని వెంకటేశ్వరనగర్(మాల్) పీహెచ్‌సీ, పోలేపల్లి రాంనగర్‌లోని పల్లె దవాఖానను ఆయన తనిఖీ చేశారు. పల్లె దవాఖానాలో హైరిస్క్ కేసులు, గర్భిణుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో జ్వర సర్వే నిర్వహించాలన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఉందన్నారు. డెంగీ, మలేరియా కోసం అందుబాటులో ఉన్న ఆర్‌డీటీ కిట్ల నిల్వలకు సంబంధించిన రిజిస్టార్‌ను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీచేసి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో కల్యాణ్ చక్రవర్తి, వైద్యాధికారి వంశీకృష్ణ, తదితరులు ఉన్నారు.

మద్దిమడుగు క్షేత్రానికి బస్సు

దేవరకొండ డిపో నుంచి ప్రారంభం 6

మీ గడపకు మీ హెచ్‌ఎం..!

విద్యావ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యం

విద్యా కమిషన్ సభ్యుడు డాక్టర్ చారకొండ వెంకటేశ్వర్లు

నార్కట్‌పల్లి, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యమని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు డాక్టర్ చారకొండ వెంకటేశ్వర్లు అన్నారు. ఆ దిశగా విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి నేతృత్వంలోని కమిషన్ బృందం రాష్ట్రమంతా పర్యటించి అధ్యయనం చేస్తోందన్నారు. బుధవారం నార్కట్‌పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. తొలుత పాఠశాల తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసనాశక్తిని పరీక్షించారు. పాఠశాలల్లో కల్పించిన వసతులు, ప్రభుత్వం అందిస్తున్న విద్యా పథకాలు చేరుతున్నాయా? అంటూ విద్యార్థులను ఆరా తీశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కుప్ప కూలిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టితో విద్యా వ్యవస్థను పునర్నిర్మింపజేసే ఆలోచనలో భాగంగానే విద్యా కమిషన్ ఏర్పాటైందన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న అపోహలను తొలగించి వాటి పనితీరును మెరుగుపర్చేందుకు చేపట్టాల్సిన సంస్కరణలు, సూచనల కోసం విద్యాకమిషన్ సభ్యులం రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలు మొదలు ఉన్నత విద్యా సంస్థల వరకు సందర్శించి అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. ఉపాధ్యాయులు కూడా ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ ఫలితాలు సాధిస్తేనే ప్రభుత్వ పాఠశాలల మనుగడ సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో దాదాపు 70శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ విద్యా సంస్థల్లోనే ఉన్నారని వారిని ప్రభుత్వ పాఠశాలల బాట పట్టించడమే తమ ధ్యేయమన్నారు. మాతృభాషను గౌరవిస్తూనే ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కమిషన్ చేసిన సూచనల మేరకే ప్రభుత్వం దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలకు అవకాశం కల్పించిందని చెప్పారు. నార్కట్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్‌ను తెలంగాణా పబ్లిక్ స్కూల్ (టీపీఎస్)గా గుర్తించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో తొలి విడత పైలెట్ ప్రాజెక్టు కింద నాగర్‌కర్నూల్ జిల్లాలోని వంగూరు, పోల్కంపల్లి, రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్ల, మంచాల జడ్పీహెచ్‌ఎస్‌లను టీపీఎస్‌లుగా గుర్తించి నర్సరీ నుంచి ఇంటర్ వరకు విద్యాబోధన ప్రారంభించామన్నారు. వాటి ఫలితాల ఆధారంగా ప్రాధాన్యత క్రమంలో టీపీఎస్‌ల సంఖ్యను పెంచేలా ప్రభుత్వానికి సూచన చేస్తామన్నారు.



నార్కట్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థుల అభ్యసనాశక్తిని పరిశీలిస్తున్న విద్యా కమిషన్ సభ్యుడు వెంకటేశ్వర్లు

పాఠశాలలో తెలుగు, జీవశాస్త్ర బోధించే ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని హెచ్‌ఎం ఆయన దృష్టికి తేగా, స్పందించిన ఆయన డీఈవోతో మాట్లాడి రెండు పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో బొల్లారం భిక్షపతి, ఎంఈవో కూకుట్ల నర్సింహ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డీ.రాములు, సాయిబాబ, అల్ఫాస్ మహేశ్, వడ్డేపల్లి నాగరాజు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



కొండ్రపోల్‌లో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

దామరచర్ల, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొండ్రపోలు గ్రామంలోని రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేసి మాట్లాడారు. బీఆర్‌ఎస్ పదేళ్ల కాలంలో పేదలకు సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు పడ్డారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే పేదలకు పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, పేదలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్‌కార్డులు, సన్న బియ్యం పంపిణీ, రైతులకు రైతు భరోసా, రుణమాఫీ వంటి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



తేలకంటిగూడెంలో ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో అశోక్‌రెడ్డి

ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

ఆర్డీవో అశోక్‌రెడ్డి

కనగల్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఆర్డీవో వై.అశోక్‌రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని తేలకంటిగూడెంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఆర్డీవో మాట్లాడుతూ అధికారుల సూచనలు పాటించి కొలతల ప్రకారం ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలన్నారు. ఇంటి స్థలం లేని పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ పరిధిలోని ప్రభుత్వ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ పద్మ, ఎంపీవో సుమలత, సర్వేయర్ సైదులు, కార్యదర్శి క్రాంతి, మాజీ సర్పంచ్ బోగిరి రాంబాబు, బిక్షపాటి మోహరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న నాగం వర్షిత్‌రెడ్డి

నేతన్నలను నిరక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం

నల్లగొండ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నేత కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి విమర్శించారు. నేతన్న పొదుపు పథకం ద్వారా అర్హులైన ప్రతీ కార్మికుడికి న్యాయం చేయాలని కోరుతూ బుధవారం జౌళిశాఖ అధికారులకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పద్మానగర్ కాలనీ, పవర్‌లూమ్ కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, కార్మికులను ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో నేతన్నలను అయోమయానికి గురిచేస్తోందని, నిజమైన అర్హులను ఈ పథకంలో చేరకుండా ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో వెంకన్న, అనిల్‌కుమార్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

● యూరియా కోసం బారులు



యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు. యూరియా పంపిణీ చేస్తున్నారని సమాచారం అందుకున్న రైతులు జిల్లా వ్యాప్తంగా బుధవారం ఉదయాన్నే దుకాణాలు, పీఏసీఎస్ కేంద్రాల వద్ద బారులు తీరారు. నల్లగొండలోని డీవీకే రోడ్‌లో ఓ దుకాణం ఎదుట గంటల కొద్దీ రైతులు క్యూలైన్‌లో నిల్చొని యూరియా బస్తాలు కొనుగోలు చేశారు. 6

సాగర్ క్రస్ట్‌గేట్ల మూసివేత

మూసీ ప్రాజెక్టుకు తగ్గిన ఇన్‌ఫ్లో 6

మీ గడపకు మీ హెచ్‌ఎం..!

● విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ఓ హెచ్‌ఎం ప్రయత్నం

● హాజరు శాతం ఎక్కువగా ఉన్న పేరెంట్ ఇంటికి వెళ్లి సన్మానం



ఎల్లారెడ్డిగూడెంలోని ఓ విద్యార్థి తల్లిదండ్రులను సన్మానిస్తున్న హెచ్‌ఎం హిమజ, ఉపాధ్యాయులు

నార్కట్‌పల్లి, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం హిమజ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సాకులు చెప్పి గైర్హాజరైన విద్యార్థి ఇంటికి వెళ్లి ఉపాధ్యాయులు నయానో.. భయానో విద్యార్థిని పాఠశాలకు తీసుకొస్తుంటారు. కానీ ఈ పాఠశాల హెచ్‌ఎం హిమజతో పాటు ఉపాధ్యాయులు కొంత వినూత్నంగా ఆలోచించారు. గైర్హాజరైన విద్యార్థుల ఇంటికి ప్రతిరోజూ వెళ్లి వారిని బడికి తీసుకురావడం కంటే విద్యార్థులను బడికి పంపించేలా తల్లిదండ్రులనే చైతన్యపర్చాలని 'మీ ఇంటికి మీ ప్రధానోపాధ్యాయురాలు' అనే కొత్త ఆలోచనను కార్యాచరణలో పెట్టారు. రెండు నెలల సగటులో ఎక్కువ హాజరు శాతం, ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను ఎంపిక చేసుకుని వారి ఇళ్లకు వెళ్లి ఆ విద్యార్థుల తల్లిదండ్రులను శాలువా కప్పి సన్మానిస్తారు. జూలై, ఆగస్టు నెలల్లో మొత్తం పాఠశాలల్లో ఎక్కువ రోజులు హాజరైన అన్ని తరగతుల విద్యార్థులను గుర్తించి రెండు రోజులుగా వారి ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులను కలుస్తూ వారిని ఉపాధ్యాయులతో కలిసి సన్మానిస్తున్నారు. మిఠాయిలు కూడా తీసుకెళ్తున్నారు. తల్లిదండ్రుల్లో ఉత్సాహం పెరిగి తమ పిల్లలను సాకులు చెప్పకుండా పాఠశాలలకు పంపిస్తారని హెచ్‌ఎం హిమజ చెప్పారు. అది పోటీతత్వంగా మారి అందరూ తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపించేందుకు ప్రయత్నిస్తారని తెలిపారు.

యాదగిరీశుడికి లక్ష పుష్పార్చన



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, సెప్టెంబరు 3 (ఆంధ్యజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో బుధవారం ఏకాదశి పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ప్రధానాలయ ముఖమండపంలో ఉత్సవమూర్తులను వివిధ పుష్పమాలికలు, పట్టువస్త్రాలు, బంగారు, వజ్రవైఢూర్యాలతో దివ్యమనోహరంగా అలంకరించిన అర్చకస్వాములు ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ సహస్రనామా పఠనాలు, వివిధ రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన చేపట్టారు. పాంచరాత్రాగమన రీతిలో గంటపాటు పూజ పర్వం కొనసాగింది.

శాస్త్రోక్తంగా నిత్యపూజలు: నిత్య పూజలు వైభవంగా నిర్వహించారు. సుప్రభాతంతో స్వామిఅమ్మవారిని మేల్కొలిపిన అర్చకులు గర్భగుడిలో కొలువుదీరిన స్వయంభువులను, సువర్ణ ప్రతిష్ఠామూర్తులను అభిషేకరించి తులసీదళాలతో సహస్రనార్చనలు జరిపారు. గజవాహన సేవలో ఊరేగించి విశ్వక్సేనుడి తొలిపూజలతో నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలు ఆగమశాస్త్రరీతిలో నిర్వహించారు. సాయంత్రం ముఖమండపంలో దర్బారు సేవోత్సవం చేపట్టిన ఆచార్యులు అంకార వెండిజోడు సేవలు, సహస్రనార్చనలు నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో నిత్య పూజలు కొనసాగాయి. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.9,72,462ల ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు. నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహుడి కల్యాణం: మఠంపల్లి: మట్టపల్లి నృసింహుడి క్షేత్రంలో రాజలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత లక్ష్మీనరసింహుడి నిత్యకల్యాణం సంప్రదాయ బద్ధంగా జరిగింది. నిజాభిషేకం, నిత్యార్చనలు నిర్వహించారు. కల్యాణ మూర్తులను పరిణయోత్సవ వేదికపైకి వేంచేయించి పుణ్యహవాచనం గావించారు. మంగల్యధారణ, యజ్ఞోపవీత ధారణల అనంతరం దివ్యమూర్తులకు గరుడోత్సవం జరిగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభాచార్యులు, ఆంజనేయచార్యులు పాల్గొన్నారు.

మద్దిమడుగు క్షేత్రానికి బస్సు సర్వీసు



మద్దిమడుగుకు డీలక్స్ సర్వీస్ బస్సును ప్రారంభిస్తున్న డీఎం రమేష్‌బాబు

దేవరకొండ, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దేవరకొండ డిపో నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా మద్దిమడుగు ఆంజనేయస్వామి దేవస్థానానికి నూతనంగా డీలక్స్ బస్సు సర్వీస్‌ను దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు బుధవారం ప్రారంభించారు. దేవరకొండ డిపో నుంచి ఉదయం 9గంటలకు మద్దిమడుగుకు డీలక్స్ బస్సు బయలుదేరుతుందని డిండి, అచ్చంపేట మీదుగా మధ్యాహ్నం 12.45గంటలకు మద్దిమడుగు దేవస్థానానికి చేరుకుంటుందని తెలిపారు. అక్కడి నుంచి మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి సాయంత్రం 5.45 గంటలకు దేవరకొండకు చేరుకుంటుందని తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ బస్సులో మహాలక్ష్మి పథకం వర్తించదని డీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణయ్య, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

రెండేళ్లు.. 2లక్షల కిలోమీటర్లు

● నాగార్జునసాగర్‌కు చేరుకున్న కర్ణాటక యువకుడు దివాకర్‌రెడ్డి



దేశవ్యాప్త బైక్ యాత్రలో భాగంగా నాగార్జునసాగర్‌లో ఆగిన కర్ణాటక రాష్ట్రానికి చెందిన దివాకర్‌రెడ్డి

నాగార్జునసాగర్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): గిన్నీస్‌బుక్‌లో చోటు సంపాదించేందుకు కర్ణాటకు చెందిన దివాకర్‌రెడ్డి అనే యువకుడు బైక్‌పై దేశవ్యాప్త యాత్ర కొనసాగిస్తున్నాడు. 2023 నవంబరు 1వ తేదీన బెంగళూరులో యాత్ర మొదలు పెట్టిన అతడు బుధవారం మధ్యాహ్నం నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌కు చేరుకున్నాడు. స్థానికులు స్వాగతం పలికారు. తన ద్విచక్ర వాహనంపై దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 806 జిల్లాలను చుట్టి రావాలని సంకల్పించాడు. రెండేళ్లపాటు రెండు లక్షల కిలో మీటర్లు తిరగాలని నిర్ణయించుకున్నాడు. తన యాత్ర ఉత్తర భారతదేశంలో పూర్తిగా, దక్షిణ భారత దేశంలో ఇప్పటి వరకు 675రోజుల్లో 18 రాష్ట్రాలు, ఐదు కేంద్ర పాలిత ప్రాంతాల మీదుగా 89వేల కిలోమీటర్ల దూరం సాగిందని దివాకర్‌రెడ్డి తెలిపాడు. ఒక దేశంలో అత్యధిక దూరం ప్రయాణించిన వ్యక్తిగా చరిత్ర సృష్టించి, గిన్నీస్ బుక్‌లో సంపాదించాలన్నదే తన ఆశయమని తెలిపాడు.

యూరియా కోసం రైతుల జాగారం

● నాలుగు రోజులుగా పీఏసీఎస్ కార్యాలయాల వద్దే నిద్ర ● ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రైతుల పరిస్థితి ఆగమాగం ● పలుచోట్ల రాస్తారోకోలు, బైఠాయింపులు



సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలంలోని నెమ్మికల్ పీఏసీఎస్ వద్ద పాసు పుస్తకాలు, చెప్పులు, ఖాళీ సంచులు ఉంచి కూర్చున్న మహిళా రైతులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యూరియా కోసం రైతులు ఆందోళనలు కొనసాగుతున్నాయి. పీఏసీఎస్‌ల వద్ద తెల్లవారుజాము నుంచే రైతులు బారులు తీరుతున్నారు. చెప్పులు, పాస్‌పుస్తకాలను క్యూలైన్లలో పెట్టి ఎదురుచూస్తున్నారు. చాలాచోట్ల యూరియా రాకపోవడంతో ఆందోళన చేశారు. పోలీసులు, వ్యవసాయాధికారులు నచ్చజెప్పి రైతులతో ఆందోళనలు విరమింపజేయించారు.

సూర్యాపేట, ఆత్మకూరు(ఎస్), మఠంపల్లి, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలం నెమ్మికల్‌లో రైతులు యూరియా కోసం శిథిలావస్థకు చేరిన పీఏసీఎస్ భవనంలోనే రైతులు నిద్రిస్తున్నారు. గట్టికల్, కందగట్ల, ముక్కుడుదేవులపల్లి, నెమ్మికల్, బోరింగ్ తండా గ్రామాలకు చెందిన రైతులు మంగళవారం రాత్రి నెమ్మికల్ పీఏసీఎస్ ఆవరణలో తమ పట్టాదారు పాస్‌పుస్తకాలు, చెప్పులను క్యూలైన్‌లో ఉంచి అక్కడే నిద్రించారు. వర్షం కురుస్తున్నా, దోమలు కుడుతున్నా అక్కడే నిద్రించారు. ఏ సమయంలో యూరియా రావచ్చని అధికారులు తెలపడంతో ఎప్పుడు వచ్చినా తీసుకెళ్లేందుకని నాలుగు రోజులుగా రాత్రి పీఏసీఎస్ భవనంలోనే నిద్రపోతున్నట్లు తెలిపారు. శనివారం రెండు లారీల్లో యూరియా వచ్చిన సరిగా అందలేదని, నాలుగు రోజులుగా ఎదురు చూస్తున్నామని మహిళా రైతులు రమావత్ లింగయ్య, బాలాజీ, లావుడియా మల్సూర్, వెంకటమ్మ, గోపమ్మ, గూగులోతు పూలమ్మ, లక్ష్మి, బాలమ్మ తెలిపారు.

బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నారని..

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో యూరియాను బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు హుజూర్‌నగర్-మట్టపల్లి రహదారిపై రాస్తారోకో చేశారు. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. వారం రోజులుగా సొసైటీ దగ్గర రైతులు పడిగాపులు కాస్తున్నా ఇవాళ, రేపు వస్తాయని తిప్పుకుంటున్నారని రైతులు ధ్వజమెత్తారు. రైతుల ఆందోళనకు సీపీఎం, సీపీఐ, ప్రజాసంఘాలు మద్దతు తెలిపాయి. పోలీసులు జోక్యం చేసుకుని రైతులకు నచ్చజెపి ఆందోళనను విరమింపజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు భూక్య పాండునాయక్, సీపీఐ మండల కార్యదర్శులు మాలోతు బాలునాయక్, అమరవరపు పున్నయ్య, ప్రజాసంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సూర్యాపేటలోనూ...

యూరియా కావాలంటూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో రైతులు రోడ్డెక్కారు. వారం రోజులుగా పీఏసీఎస్ చుట్టూ తిరుగుతున్నా యూరియా అందుబాటులో లేదని రైతులు ఆందోళనవ్యక్తం చేశారు. సీతారాంపురం పీఏసీఎస్ పరిధిలో యూరియా దొరకడంలేదని రైతులు బుధవారం ఉదయం జిల్లాకేంద్రంలోని రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు. ఉదయం ఐదు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పీఏసీఎస్ కేంద్రం వద్ద కూర్చుంటున్నా యూరియా వచ్చేదీ రానిది చెప్పడం లేదన్నారు. రోజుల తరబడి ఎదురుచూస్తున్నా అధికారులు కార్యాలయం తాళాలు తీయడం లేదని, కనీసం సమాచారం ఇవ్వడంలేదన్నారు. చంటి పిల్లలతో ఉదయం నుంచి రాత్రి వరకు ఎదురుచూస్తున్నామన్నారు. ఎస్‌ఐ బాలునాయక్ హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.



నల్లగొండలో రాస్తారోకో చేస్తున్న రైతులు

నల్లగొండ జిల్లాలో కొనసాగుతున్న ఆందోళనలు

నల్లగొండ : నల్లగొండ జిల్లాకేంద్రంలోని దేవరకొండ రోడ్డులో ఎరువుల దుకాణం వద్ద రైతులు బుధవారం బారులు తీరారు. అయితే ఎరువులు సరఫరా కాకపోవడంతో రైతులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతులు విక్రయ కేంద్రాల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తోందన్నారు. పోలీసులు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేయించారు.

● నల్లగొండ జిల్లా పెద్దవూర మండలకేంద్రంలోని నాగార్జునసాగర్- హైదరాబాద్ రహదారిపై యూరియా కోసం రైతులు బుధవారం రాస్తారోకో చేశారు. సాగుకు సరిపడా యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. బుధవారం 460 బస్తాలు రాగా చాలామందికి అందలేదని ఆవేదన వ్యక్తంచేశారు. పోలీసులు రైతుల వద్దకు నచ్చజెప్పి రాస్తారోకో విరమింపజేయించారు.

● నల్లగొండ జిల్లా దామరచర్లలోని నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై రైతు లు ఆందోళన చేశారు. సాగు ప్రారంభించి రెండు నెలలు గడుస్తున్నా యూరియా అందించకపోవడంతో పంటలు ఎదగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుకు ఇరువైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు వ్యవసాయాధికారులతో మాట్లాడారు. త్వరలోనే యూరియా అందిస్తామని వారు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. శాలిగౌరారం సింగిల్‌విండో వద్ద యూరియా కోసం బుధవారం బారులు తీరారు.

యాదాద్రిభువనగిరి జిల్లాలో

● యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో యూరియా కొరత రైతులకు తలనొప్పిగా మారింది. స్థానిక సింగిల్ విండో కార్యాలయం వద్ద తెల్లవారుజామునుంచే క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. సరిపడా యూరియా సరఫరా లేక రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఉదయం 5 గంటలకు వస్తే మధ్యాహ్నమైనా ఒక బస్తా చేతికి రావటం కష్టమైపోతోందని రైతులు వాపోతున్నారు.

● ఆత్మకూరు(ఎం) మండలంలో తెల్లవారకముందే ఉదయం ఐదు గంటల నుంచి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి చేరుకుంటున్నారు. బుధవారం యూరియా లారీ వస్తుందని పెద్దఎత్తున వచ్చి ఎదురుచూశారు. తీరా 10 గంటల తర్వాత సీఈవో కిరణ్‌కుమార్‌రెడ్డి ఈరోజు యూరియా రావడంలేదని తెలిపారు. అయినా సీఈవో మాటలు వినిపించుకోని రైతులు మధ్యాహ్నం వరకు యూరియా కోసం ఎదురుచూసి వెళ్లారు.



రామన్నపేట పీఏసీఎస్ వద్ద యూరియా కోసం ఎదురు చూస్తున్న రైతులు



పెద్దవూరలో రాస్తారోకో చేస్తున్న రైతులు

నాగార్జునసాగర్ క్రస్ట్‌గేట్ల మూసివేత

నాగార్జునసాగర్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఎగువనుంచి వరద రాక తగ్గటంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను మంగళవారం రాత్రి మూసివేశారు. గత నెల 13వ తేదీ నుంచి క్రస్ట్ గేట్లను ఎత్తి 21 రోజుల పాటు దిగువకు నీటిని విడుదల చేశారు. ఈ నీటి సంవత్సరంలో (ఈ ఏడాది జూన్ 1 నుంచి వచ్చే ఏడాది మే 31వ తేదీ వరకు) ఈ నెల 3వ తేదీవరకు సాగర్ జలాశయానికి ఎగువనుంచి 899 టీఎంసీల నీరు వచ్చి చేరింది. సాగర్ క్రస్ట్ గేట్ల నుంచి 542 టీఎంసీలు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 122టీఎంసీలు, మొత్తంగా 664టీఎంసీల నీరు సముద్రం పాలైనట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు. అలాగే కుడి కాల్వకు 25 టీఎంసీలు, ఎడమ కాల్వకు 22టీఎంసీలు, ఎస్ఎల్‌బీసీకి 11.7 టీఎంసీలు, వరద కాల్వకు 0.86 టీఎంసీల నీటిని విడుదల చేశారు. నేటి(బుధవారం) వరకు కాల్వల ద్వారా 59.56 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

ఎగువ నుంచి 52,011 క్యూసెక్కుల వరద

సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు (312.0450టీఎంసీలు) కాగా బుధవారం సాయంత్రానికి 586.10 అడుగులు (300.8385టీఎంసీలు)గా నమోదైంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 10వేల క్యూసెక్కులు, ఎడమకాల్వ ద్వారా 5,654 క్యూసెక్కులు, వరదకాల్వ ద్వారా 300క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 33,657 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 52,011క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా ఎగువ నుంచి 52,011 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వచ్చి చేరుతోంది.

మూసీకి తగ్గిన ఇన్‌ఫ్లో

కేతేపల్లి: మూసీ ప్రాజెక్టుకు ఎగువ నుంచి ఇన్‌ఫ్లో పూర్తిగా తగ్గింది. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల పరిధితో పాటు ఎగువ మూసీ నది పరివాహక ప్రాంతాల్లో వర్షాలు తగ్గడంతో వారం రోజులుగా ప్రాజెక్టుకు కొనసాగిన ఇన్‌ఫ్లో బుధవారం మరింత తగ్గుముఖం పట్టింది. పది రోజులకు పైగా ప్రాజెక్టు నాలుగు క్రస్టుగేట్లు ఎత్తి వరద నీటిని దిగువ మూసీకి విడుదల చేస్తున్న అధికారులు బుధవారం మూడు క్రస్టుగేట్లను అడుగు మేర ఎత్తి 1867.11క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.

సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునికీకరించాలి

యాదగిరిగుట్ట, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో నెట్‌వర్క్ సమస్య తలెత్తుతున్నందున అధునిక సాంకేతికత పరిజ్ఞానంలో త్వరలో ఆధునికీకరించాలని ఈవో ఎస్. వెంకట్రావు అధికారులను ఆదేశించారు. యాదగిరికొండపై ప్రధాన కార్యాలయంలో బుధవారం సమీక్ష నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దేవస్థాన అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. టీఈఎస్ సంస్థల సేవలు వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. దేవస్థాన పరిధిలో తలెత్తుతోన్న నెట్‌వర్క్ సమస్యను బీఎస్ఎన్ఎల్ సంస్థ దృష్టికి తీసుకుపోయేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ-ఆఫీస్ విస్తృత పరచి త్వరలో పూర్తిస్థాయిలో అమలుచేయాలని ఎలక్ట్రికల్ ఈఈని ఆదేశించారు. తిరుపతి తరహాలో క్రౌడ్ మేనేజ్‌మెంట్, పరిపాలన పరంగా అవలంబిస్తున్న విధివిధానాలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసేందుకు చర్యలు చేపట్టడమే కాక తిరుపతి తరహాలో వైటీడీని తీర్చిదిద్దేందుకు కంప్యూటరైజేషన్ చేయాలన్నారు. దశల వారిగా త్వరలో టీటీడీ దేవస్థానానికి శిక్షణ కోసం సిబ్బంది పంపేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. సమావేశంలో అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఆలయ డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవోలు ప్రతాప నవీన్‌కుమార్‌శర్మ, నాగుల మహేష్‌గౌడ్, ఎలక్ట్రికల్, సివిల్ విభాగాల ఈఈలు ఊడెపు వెంకటరామారావు, జిల్లెల దయాకర్‌రెడ్డి, పర్యవేక్షకులు మాచర్ల రాజన్‌బాబు, దోసోజు నరేష్, నటరాజు, శంకర్‌నాయక్, నరేష్, వెంకటేశ్వర్లు, శ్రీలత, రామరావు, ఎస్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ శేషగిరిరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఈవో వెంకట్రావు

ఉపాధ్యాయురాలి సస్పెన్షన్

చిట్యాల, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): నల్లగొండ చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు గోగికార్ మాధవిని సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి బిక్షపతి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మాధవి గతంలో ఇదే పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్‌ఎంగా ఉన్నప్పుడు పీఎంశ్రీ నిధుల దుర్వినియోగం, నిధుల దుర్వినియోగంపై విచారణకు వచ్చిన అధికారుల పట్ల అనుచితంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు వారిని దుర్భాషలాడినందుకు సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.

పశువులు తరలిస్తున్న వాహనం పట్టివేత

కోదాడరూరల్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): అక్రమంగా పశువులు తరలిస్తున్న బొలేరో వాహనాన్ని సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని నల్లబండగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్డు వద్ద పట్టుకున్నారు. ఎస్‌ఐ గోపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని హనుమాన్ జంక్షన్ నుంచి అక్రమంగా పది పశువులను హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున వాహనాలు తనిఖీ చేస్తుండగా రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద పట్టుకున్నారు.

కారు ఢీకొని యువకుడు మృతి



శ్రీకాంత్ (ఫైల్)

చిట్యాలరూరల్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొట్టడంతో ఒకరు మృతిచెందగా మరొకరు గాయపడ్డారు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద మంగళవారం రాత్రి జరిగింది. చిట్యాల ఎస్‌ఐ మామిడి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిన్నకాపర్తికి చెందిన దేశపాక శ్రీకాంత్(20) డిగ్రీ పూర్తిచేసి హైదరాబాద్‌లో ఉంటూ పోటీపరీక్షలకు సిద్ధమవుతున్నాడు. వినాయక చవితి సందర్భంగా గ్రామంలో స్నేహితులు ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద పూజకు హాజరై అక్క నిర్వహించే అన్నప్రసాత వితరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్ నుంచి తన స్నేహితుడు చిట్యాలకు చెందిన దగ్గుల శివకార్తీక్‌తో కలిసి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. పెద్దకాపర్తి శివారులోని చెరువు వద్దకు చేరుకుని చిన్నకాపర్తికి వెళ్లేందుకు యూటర్న్ వద్ద మళ్లుతుండగా హైదరాబాద్ నుంచి వచ్చే కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో శ్రీకాంత్, శివకార్తీక్‌లకు గాయాలయ్యాయి. ఇద్దరినీ చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లి శివారులోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స చేసి శ్రీకాంత్‌కు తీవ్రగాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ శ్రీకాంత్ చికిత్సపొందుతూ వేకువజామున (బుధవారం) మృతిచెందాడు. శివకార్తీక్ కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. శ్రీకాంత్ తల్లి దేశపాక ఉమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

'కల్యాణలక్ష్మి' డబ్బులు పోగొట్టుకున్న మహిళ

కోదాడటౌన్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): కల్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన డబ్బులను మహిళ బ్యాంకులో డ్రా చేసుకొని వెళ్తుండగా పోగొట్టుకుంది. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా కోదాడలో బుధవారం జరిగింది. నడిగూడెం మండలం త్రిపురారం గ్రామానికి చెందిన విజయ తన కూతురికి కల్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన డబ్బుల్లో స్థానిక ఎస్‌బీఐ బ్యాంకులో రూ.40వేలు డ్రా చేసింది. పర్సులో డబ్బులు ఉంచుకొని అక్కడి నుంచి ఆటోలో బస్టాండ్‌కు చేరుకుంది. ఖమ్మం వెళ్లేందుకు కోదాడ డిపోకు చెందిన బస్సు ఎక్కింది. బస్సు వెళ్తున్న క్రమంలో టికెట్ కోసం కండక్టర్‌కు ఆధార్‌కార్డు చూపించే క్రమంలో పర్సులో ఉన్న డబ్బులు కన్పించలేదు. దీంతో ఆందోళనకు గురైన బాధితురాలు కండక్టర్‌కు విషయం చెప్పింది. ఆయన 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే చేరుకున్న పోలీసులు కోదాడ పట్టణంలో బస్సు ఆపి బస్సులో ఉన్న వారందరినీ తనిఖీ చేశారు. నగదు దొరకకపోవడంతో విజయ కన్నీరుమున్నీరైంది. కల్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన రూ.లక్షలో అల్లుడికి రూ.60వేలు ఆన్‌లైన్ ట్రాన్‌జక్షన్ చేయగా, మిగిలిన రూ.40వేలు బ్యాంకు నుంచి డ్రా తీసుకెళ్తుండగా డబ్బులు మాయమయ్యాయని తెలిపింది. ఈ సంఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

450 కిలోల నల్లబెల్లం స్వాధీనం

డిండి, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): సారా తయారీకి వినియోగించే నల్లబెల్లం, పటికను నల్లగొండ జిల్లా డిండి పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. చెర్కుపల్లి, తవక్లాపూర్ ప్రధాన రహదారిపై కారులో 450 కేజీల నల్లబెల్లం, 30 కేజీల పటిక రవాణా చేస్తున్న కారును అదుపులోకి తీసుకున్నారు. కారు డ్రైవర్ పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు. కారు డ్రైవర్ పరారి కాగా కేసు నమోదు చేసుకున్నట్లు పేర్కొన్నారు.

'మైహోం భూములపై విచారణ'

మేళ్లచెర్వు, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): మైహోం సంస్థ భూ ఆక్రమణలపై కలెక్టర్ ఆదేశాలతో విచారణ చేస్తున్నామని సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని మైహోం సిమెంట్ ఇండస్ట్రీస్ మేళ్లచెర్వు గ్రామపంచాయతీ, మేళ్లచెర్వు రెవెన్యూ పరిధిలో సర్వే 1100, 876లలోని సుమారు 25 ఎకరాల భూమిని ఆక్రమించిందని స్థానిక న్యాయవాది కమతం నాగార్జున, గత నెల 8వ తేదీన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్‌పవార్‌కు ఫిర్యాదు చేశారు. మైహోం ఆక్రమించుకున్న 25ఎకరాలకు బదులుగా, మైహోం సంస్థకు చెందిన మరో 25 ఎకరాల భూమిని గ్రామపంచాయతీకి రిజిస్టర్ చేయాలని కలెక్టర్ కోరారని, ఆర్డీవో, తహసీల్దార్‌ను విచారణ చేయమని కలెక్టర్ ఆదేశించారని తెలిపారు.

మన్‌దీప్ గోల్‌తో గట్టెక్కింది!

కొరియాతో భారత్ మ్యాచ్ డ్రా

ఆసియా కప్ హాకీ

రాజ్‌గిర్ (బిహార్): ఆట ముగిసేందుకు మరో ఎనిమిది నిమిషాలే ఉంది. స్కోరు చూస్తే భారత్ 1-2తో కొరియాతో సూపర్ ఫోర్ తొలి మ్యాచ్‌లో వెనుకంజలో ఉంది. దాంతో ఆసియా కప్ హాకీ టోర్నీలో ఆతిథ్య భారత్‌కు తొలి పరాజయం తప్పదేమో అనిపించింది. కానీ ఈ దశలో ఫార్వర్డ్ మన్‌దీప్ సింగ్ మాయ చేశాడు. లెఫ్ట్ ఫ్లాంక్ నుంచి హర్మన్‌ప్రీత్ అందించిన రివర్స్ పాస్‌ను సుఖ్‌జీత్ సింగ్..మన్‌దీప్ వైపు కొట్టాడు. బంతిని అందుకున్న మన్‌దీప్ నలుగురు కొరియా డిఫెండర్లను బోల్తాకొట్టిస్తూ గోల్‌పోస్ట్‌లోకి పంపాడు. అంతే.. స్కోరు 2-2తో సమం. భారత ఫ్యాన్స్‌లో ఆనందం. సూపర్-4లో భాగంగా కొరియాతో బుధవారం జరిగిన మ్యాచ్‌ను భారత్ డ్రా చేసింది. దాంతో టోర్నమెంట్‌లో అపజయమెరుగని రికార్డును ఆతిథ్య జట్టు కొనసాగించింది. ఎనిమిదో నిమిషంలోనే హార్దిక్ సింగ్ గోల్ చేసి భారత్‌ను ఆధిక్యంలో నిలిపాడు. యాంగ్ జిహన్ (12) గోల్‌తో స్కోరు సమం చేసిన కొరియా..కొద్ది సేపటికే కిమ్ (14) సాధించిన గోల్‌తో ఆధిక్యంలోకి వెళ్లింది. డ్రా దరిమిలా రెండు జట్లు చెరో పాయింట్ దక్కించుకున్నాయి. మరో సూపర్ ఫోర్ పోరులో మలేసియా 2-0తో చైనాను చిత్తు చేసింది. ఇక గురువారం జరిగే సూపర్-4 రెండో మ్యాచ్‌లో మలేసియాను భారత్ ఢీకొంటుంది.



మన్‌దీప్ సింగ్

జొకో.. జోరు

యూఎస్ ఓపెన్





సబలెంక

సెమీస్‌కు నొవాక్, సబలెంక

న్యూయార్క్: 25వ గ్రాండ్‌స్లామ్ వేటలో ఉన్న సెర్బియా యోధుడు నొవాక్ జొకోవిచ్, మహిళల డిఫెండింగ్ చాంప్ అరియానా సబలెంక యూఎస్ ఓపెన్ సెమీస్‌కు దూసుకెళ్లారు. గతేడాది రన్నరప్, లోకల్ స్టార్ టేలర్ ఫ్రిట్జ్‌తో ముఖాముఖి పోరులో ఏడో సీడ్ జొకో తన రికార్డును 11-0తో మరింతగా మెరుగుపర్చుకొన్నాడు. బుధవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో జొకో 6-3, 7-5, 3-6, 6-4తో నాలుగో సీడ్ ఫ్రిట్జ్‌పై సునాయాసంగా గెలిచాడు. ఈ క్రమంలో 53వసారి గ్రాండ్‌స్లామ్ సెమీస్ చేరిన నొవాక్.. అమెరికా లెజెండ్ క్రిస్ ఎవర్ట్ 52సార్లు సెమీస్ చేరిన రికార్డును బద్దలుకొట్టాడు. సెమీస్‌లో అల్కారజ్‌తో జొకో అమీతుమీ తేల్చుకోనున్నాడు. తొలి సెట్‌లో నొవాక్ అలవోకగా నెగ్గినా.. రెండో సెట్‌లో ఫ్రిట్జ్ నుంచి పోటీ ఎదురైంది. అయితే, 5-5 వద్ద తనదైన దూకుడు ప్రదర్శించిన నొవాక్ సెట్‌ను సొంతం చేసుకొని 2-0 ఆధిక్యంలోకి వెళ్లాడు. కానీ, మూడో సెట్‌లో ఫ్రిట్జ్ పోరాడి గెలిచినా.. ఆ తర్వాతి సెట్‌లో జొకో జోరు ముందు నిలవలేక పోయాడు. 2003లో చివరిసారి అమెరికా ఆటగాడు ఆండీ రాడిక్ న్యూయార్క్‌లో టైటిల్ నెగ్గాడు. ఈసారి ఫ్రిట్జ్ ఆ లోటు తీరుస్తాడనుకొంటే.. జొకో అడ్డుపడ్డాడు. కాగా, టాప్‌సీడ్ సబలెంకకు క్వార్టర్స్‌లో వాకోవర్ లభించింది. ప్రత్యర్థి మార్కెటా వొండ్రుసోవా (చెక్) ప్రాక్టీస్ చేస్తుండగా మోకాలికి గాయమైంది. దీంతో ఆమె బరిలోకి దిగలేక పోయింది. శుక్రవారం జరిగే సెమీస్‌లో గతేడాది ఫైనలిస్ట్ పెగులతో స బలెంక తలపడనుంది.

భాంబ్రి తొలిసారి..: యుకీ భాంబ్రి కెరీర్‌లో తొలిసారి గ్రాండ్‌స్లామ్ క్వార్టర్స్‌కు చేరుకొన్నాడు. డబుల్స్ ప్రీక్వార్టర్స్‌లో భాంబ్రి-మైకేల్ వీనజ్ (న్యూజిలాండ్) జంట 6-4, 6-4తో జర్మనీకి చెందిన కెవిన్ క్రవీట్జ్-టిమ్ ప్యూట్జ్‌పై గెలిచింది.

నొవాక్ 'సోడా పాప్' సంబరాలు

మ్యాచ్ గెలిచిన తర్వాత జొకోవిచ్ 'కె-పాప్ డీమన్ హంటర్స్' సినిమాలోని 'సోడా పాప్' పాట డ్యాన్స్‌తో సంబరాలు చేసుకొన్నాడు. జొకో కుమార్తె తారకు 'కె-పాప్ డీమన్ హంటర్స్' అంటే ఎంతో ఇష్టం. కాగా, తార పుట్టిన రోజు కావడంతో.. ఆ డ్యాన్స్ మూమెంట్స్ ద్వారా కుమార్తెకు జొకో శుభాకాంక్షలు తెలిపాడు.

సినర్‌పై రూ. 2.64 కోట్ల పందెం

ఈ ఏడాది యూఎస్ ఓపెన్ టైటిల్‌ను డిఫెండింగ్ చాంప్ యానిక్ సినర్ నిలబెట్టుకొంటాడని కెనడా ర్యాపర్, సింగర్ డ్రేక్ భారీగా బెట్టింగ్ పెట్టాడు. ఇటలీ టాప్ సీడ్ ప్లేయర్‌పై డ్రేక్ రూ. 2.64 కోట్లు పందెం కాశాడు. ఒకవేళ సినర్ విజయం సాధిస్తే.. డ్రేక్‌కు రూ. 4.46 కోట్లు దక్కనున్నాయి.

నిఖత్‌పై అందరి దృష్టి!

నేటినుంచి ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్స్



లివర్‌పూల్ (ఇంగ్లండ్): ప్రతిష్ఠాత్మక వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్స్ గురువారం ఇక్కడ ఆరంభం కానున్నాయి. ప్రపంచ బాక్సింగ్ కొత్త పాలక మండలి..'వరల్డ్ బాక్సింగ్' ఆధ్వర్యంలో తొలిసారి ఈ పోటీలు జరగనున్నాయి. ఈ చాంపియన్‌షిప్స్‌ను పురుషులు, మహిళల విభాగాలలో కలిపి ఒకేసారి నిర్వహిస్తుండడం విశేషం. ఇక..భారత్‌కు సంబంధించిన తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్, టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత లవ్లీనా బోర్గొహైన్‌పై అందరి దృష్టి నిలిచింది. రెండుసార్లు ప్రపంచ చాంపియన్ నిఖత్ వరుసగా మూడో వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో మూడు వేర్వేరు బరువు విభాగాలలో తలపడుతుండడం గమనార్హం. 2022లో 52కి. విభాగంలో విశ్వవిజేతగా నిలిచిన నిఖత్.. 2023లో 50కి. కేటగిరీలో టైటిల్ దక్కించుకుంది. ఇక ఈసారి 51 కి. విభాగంలో తలపడుతోంది. మారిన బరువు విభాగంలో నిఖత్ ఎలా రాణిస్తుందన్నది ఆసక్తికరం. పారిస్ ఒలింపిక్స్‌లో రెండో రౌండ్‌లోనే ఓటమి చవిచూసిన జరీన్.. ఏడాది తర్వాత అంతర్జాతీయ పోటీల బరిలో దిగుతోంది. పారిస్ క్రీడల తర్వాత నిఖత్‌తో పాటు లవ్లీనా ఒక దేశవాళీ ఈవెంట్‌లో మాత్రమే పాల్గొన్నారు. ఇద్దరికీ తొలి రౌండ్లలో కఠిన ప్రత్యర్థులు ఎదురు కానున్నారు. 65 దేశాల నుంచి 550మంది బాక్సర్లు ఈ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో తలపడుతున్నారు. భారత్ నుంచి పురుషుల, మహిళల విభాగాల్లో చెరి పదేసి మంది బాక్సర్లు పోటీపడుతున్నారు.

రోహిత్, గిల్ అండ్ కోకు
'బ్రాంకో టెస్ట్' లేనట్టే..



న్యూఢిల్లీ: భారత జట్టు ఆటగాళ్లకు బీసీసీఐ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్సీ (సీవోఈ)లో ఫిట్‌నెస్ టెస్ట్‌లు నిర్వహిస్తూంటుంది.. ఇది రొటీన్‌గానే జరిగేదే అయినా.. సరికొత్తగా 'బ్రాంకో టెస్ట్'ను ప్రవేశపెడుతున్నారని కొద్ది రోజుల క్రితం వచ్చిన వార్త కారణంగా అందరి దృష్టినీ ఆకర్షించింది. రగ్బీ ఆటగాళ్లకు నిర్వహించే ఈ కఠిన పరీక్షను రోహిత్ శర్మను బయటకు పంపేందుకే ప్రవేశపెడుతున్నారంటూ విమర్శలు కూడా వినవచ్చాయి. తాజా సీజన్ నేపథ్యంలో రోహిత్, శుభ్‌మన్ గిల్, బుమ్రా సహా మరికొందరు కాంట్రాక్ట్ ప్లేయర్లు సీవోఈలో ఫిట్‌నెస్ పరీక్షకు హాజరయ్యారు. అయితే, వీరెవరికీ బ్రాంకో టెస్ట్ నిర్వహించలేదని తెలుస్తోంది. ఈ నూతన టెస్ట్‌ను ఇంకా ఫిట్‌నెస్ పరీక్షల్లో భాగం చేయలేదట. అందుకే పాతపద్ధతిలో యో-యో టెస్ట్ ద్వారానే ఫిట్‌నెస్‌ను పరీక్షించిందట. పైగా బోర్డు కూడా బ్రాంకో టెస్ట్‌ను ప్రవేశపెడుతున్నట్టు అధికారికంగా కూడా ప్రకటించలేదు.

బెంగాల్‌పై పుణెరి గెలుపు



విశాఖపట్నం స్పోర్ట్స్ (ఆంధ్రజ్యోతి): ప్రొ కబడ్డీ లీగ్-12 తొలి అంచెలో భాగంగా బుధవారం జరిగిన తొలి మ్యాచ్‌లో పుణెరి పల్టన్ 45-36 స్కోరుతో బెంగాల్ వారియర్స్‌ను ఓడించింది. ఆట ప్రారంభం నుంచి పల్టన్ ఆటగాళ్లు దూకుడుగా ఆడి వారియర్స్‌పై ఒత్తిడి పెంచారు. ప్రథమార్థం 26-22 స్కోరుతో ముగిసింది. ద్వితీయార్థంలో పుంజుకునేందుకు యత్నించిన బెంగాల్ వారియర్స్‌ను పుణెరి డిఫెండర్లు నిలువరించారు. వారియర్స్ కెప్టెన్, స్టార్ రైడర్ దేవంక్ పలుమార్లు ప్రత్యర్థి డిఫెండర్లకు చిక్కడంతో మ్యాచ్‌పై పట్టు కోల్పోయారు. పుణెరి జట్టులో అస్లాం ఇనాందార్, ఆదిత్య షిండే చెరో 11 పాయింట్లు సాధించారు. హరియాణా స్టీలర్స్-యు ముంబా జట్ల మ్యాచ్ 36-36తో టైగా ముగిసింది. అయితే షూటౌట్‌లో హరియాణా విజయం సాధించింది.

శ్రీలంకదే తొలి టీ20

హరారే: జింబాబ్వేతో తొలి టీ20లో శ్రీలంక గెలుపొందింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో తొలుత జింబాబ్వే 20 ఓవర్లలో 175/7 చేసింది. దుష్మంత చమీర 3 వికెట్లు తీశాడు. ఛేదనలో శ్రీలంక 19.1 ఓవర్లలో 177/6 స్కోరు చేసి గెలుపొందింది. నిస్సాంక (55), కమిందు మెండిస్ (41 నాటౌట్) రాణించారు.

కబడ్డీ విజేత జోగులాంబ లయన్స్



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): యువ తెలంగాణ కబడ్డీ లీగ్ ట్రోఫీని జోగులాంబ లయన్స్ జట్టు కైవసం చేసుకుంది. బుధవారం ఎల్బీ స్టేడియంలో జరిగిన ఫైనల్లో లయన్స్ 35-21 స్కోరుతో భద్రాద్రి బ్రేవ్స్ జట్టుపై నెగ్గింది. లీగ్ ఉత్తమ రైడర్‌గా జి.రాజు, డిఫెండర్‌గా నవీన్, ఆల్‌రౌండర్‌గా లక్ష్మణ్‌కు ప్రత్యేక అవార్డులు లభించాయి. ఐపీఎస్ అధికారి రాహుల్ హెగ్డే, తెలంగాణ కబడ్డీ సంఘం అధ్యక్షుడు కాసాని వీరేష్, కార్యదర్శి మహేందర్ విజేతలకు ట్రోఫీ ప్రదానం చేశారు.

తిప్పేసిన నితిన్



చెన్నై: బుచ్చిబాబు ఆలిండియా క్రికెట్ టోర్నమెంట్ రెండో సెమీ ఫైనల్లో హరియాణాను 99 పరుగులతో ఓడించి హైదరాబాద్ జట్టు ఫైనల్‌లో ప్రవేశించింది. బుధవారం తమ రెండో ఇన్నింగ్స్‌లో హరియాణా 272 పరుగుల లక్ష్యంతో ఛేదన ప్రారంభించగా, హైదరాబాద్ లెఫ్టార్మ్ స్పిన్నర్ నితిన్ సాయి యాదవ్ (7/44) దెబ్బకు 62.4 ఓవర్లలో 181కు ఆలౌటై పరాజయం పాలైంది. అంతకు ముందు తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ 225, హరియాణా 208కు, రెండో ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ 254కు ఆలౌటయ్యాయి. హైదరాబాద్ రెండో ఇన్నింగ్స్‌లో 91 పరుగులతో రాణించిన వరుణ్ గౌడ్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

ఇకపై మరింత బాధ్యతగా ఉంటాం

'చిన్నస్వామి' ఘటనపై కోహ్లీ



న్యూఢిల్లీ: బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో గత జూన్ నాలుగున జరిగిన తొక్కిసలాటపై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఎట్టకేలకు స్పందించాడు. 'అది.. మా ఫ్రాంచైజీ చరిత్రలో ఓ సంతోషకరమైన ఘట్టం కావాల్సింది. కానీ విషాదంగా మారింది. ఆ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన మా అభిమానుల గురించి ఆలోచిస్తున్నా. వారి గురించి ప్రార్థిస్తున్నా. ఇకపై జాగ్రత్తగా, బాధ్యతగా, గౌరవంగా ముందుకు సాగుతాం' అని కోహ్లీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ సీజన్ ఐపీఎల్ టైటిల్‌ను ఆర్‌సీబీ గెలుచుకున్న సందర్భంగా చిన్నస్వామి స్టేడియంలో ఏర్పాటు చేసిన విజయోత్సవంలో తొక్కిసలాట జరిగి 11 మంది క్రికెట్ ఫ్యాన్స్ మరణించగా, మరో 71 మంది గాయపడ్డారు.

వృద్ధి, ఉద్యోగాల కల్పనకు ఊతం

జీఎస్‌టీ సంస్కరణలపై హర్షాతిరేకాలు



ప్రభుత్వం బుధవారం ప్రకటించిన జీఎస్‌టీ సంస్కరణలు ఆర్థిక వృద్ధికి, ఉపాధికల్పనకు ఊతం ఇచ్చేలా ఉన్నాయి. ఒక పక్క భౌగోళిక, రాజకీయ పరిస్థితుల ప్రభావంతో దేశీయ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సవాలును ఎదుర్కొంటోంది. మరోపక్క అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల పోటు ఎగుమతుల రంగానికి తీరని కాటుగా పరిణమించింది. గత కొద్ది కాలంగా ఎగుమతుల రంగం భారీ తిరోగమనంలో ఉంది. సుంకాల ప్రభావం వల్ల రాబోయే కాలంలో ఎగుమతులు భారీగా పడిపోవచ్చునన్న భయాలు కూడా సర్వత్రా నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య దేశీయ వినియోగాన్ని గణనీయంగా పెంచుతుందని, తద్వారా ఎగుమతుల నష్టాన్ని భర్తీ చేస్తుందని విశ్లేషకులంటున్నారు. దీనికి తోడు దేశంలో పండుగల సీజన్ ప్రారంభమవుతోంది. ఈ సీజన్‌లో వస్తు సేవల వినియోగం పెరిగి ఆర్థిక వ్యవస్థ ఉత్తేజితం కావడానికి ఈ చర్య దోహదపడుతుందన్నది వారి అభిప్రాయం. దేశంలో జీఎస్‌టీ ప్రవేశపెట్టిన తర్వాత తొలి భారీ ప్రక్షాళన ఇదే. ఈ చర్యల ఫలితంగా ప్రభుత్వం పన్నుల రూపేణ ఆదాయాన్ని నష్ట పోయినా, దేశీయ వినియోగం భారీగా పెరిగి ఆర్థిక వ్యవస్థ సుంకాల పోటు నుంచి చాలా వరకు బయట పడుతుందని ఆర్థిక నిపుణుల అంచనా. దీంతో ఇప్పటి వరకు నీరసించిన ప్రైవేటు పెట్టుబడులు సైతం ఊపందుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. అదే జరిగితే జీడీపీ వృద్ధి రేటుకూ ఢోకా ఉండదని అంచనా. ఇప్పటివరకు ఉన్న శ్లాబ్‌లను రెండు శ్లాబ్‌లకు కుదించడం ద్వారా సగటు మనిషి వినియోగించే అనేక వస్తువులు 5 శ్లాబ్‌లోకి జారుకుని సగటు జీవికి ఉపశమనం కలుగుతుంది. దీన్ని దేవీ నవరాత్రులు, దీపావళి ముందు ప్రభుత్వం ప్రకటించిన బొనాంజాగా నిపుణులు, పరిశీలకులు అభివర్ణిస్తున్నారు. ఈ సంస్కరణలు సగటు జీవిపైనే కాకుండా రైతాంగం, చిన్న వ్యాపారులపై కూడా భారాన్ని గణనీయంగా తగ్గిస్తాయన్నది వారి అభిప్రాయం. ఇది సగటు జీవికి అసలైన పండుగ అని ప్రభుత్వాధికారి ఒకరు వ్యాఖ్యానించారు.

పురోగామి చర్య : ఎంట్రీ లెవల్ టూ వీలర్లు, కార్లపై విధించే జీఎస్‌టీని 28 శాతం నుంచి 18 శాతానికి కుదించడంపై ఆటోమొబైల్ పరిశ్రమ హర్షం వ్యక్తం చేసింది. 'జీఎస్‌టీ రేట్లను హేతుబద్ధం చేయాలని మేము ఎప్పటినుంచో కోరుతున్నాం. ప్రభుత్వం ఎట్టకేలకు మా మొర ఆలకించింది' అని మెర్సిడెజ్ బెంజ్ ఇండియా ఎండీ, సీఈఓ సంతోష్ అయ్యర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీన్ని ఆయన సరైన సమయంలో తీసుకున్న పురోగామి చర్యగా అభివర్ణించారు.ఈ చర్య తప్పకుండా దేశంలో కార్ల డిమాండ్‌ను పెంచుతుందన్నారు. అన్ని రకాల ఆటోమొబైల్ విడి భాగాలను 28 శాతం జీఎస్‌టీ నుంచి 18 శాతం జీఎస్‌టీ శ్లాబులోకి మార్చడంపై ఆ కంపెనీలకు ప్రాతినిధ్యం వహించే ఆటోమోటివ్ కంపోనెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (ఏసీఎంఏ) ప్రశంసించింది. ఎప్పటి నుంచో అడుగుతున్న తమ ఈ కోరికను ప్రభుత్వం ఇన్నాళ్లకు మన్నించిందని ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ విన్నీ మెహతా తెలిపారు.

ఎగుమతిదారుల హర్షం: ఇక నుంచి వారం రోజుల్లోనే జీఎస్‌టీ రిఫండ్స్ ప్రక్రియ పూర్తి కానుంది. ఇది ఎగుమతిదారుల నిధుల కొరత సమస్యనూ తీరుస్తుందని భారత ఎగుమతి సంఘాల సమాఖ్య (ఫియో) డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. రూ.1,000 వరకు ఉన్న జీఎస్‌టీ రిఫండ్‌లను అనుమతించడం ఇ-కామర్స్ ఎగుమతిదారులకు పెద్ద ఊరట అన్నారు.

ద్రవ్యోల్బణం కట్టడికి దోహదం: జీఎస్‌టీ రేట్ల తగ్గింపు వస్తు, సేవల వినియోగం భారీగా పెరగడంతోపాటు ద్రవ్యోల్బణం కట్టడి, ఆర్థిక వృద్ధి, ఉద్యోగాల కల్పనకూ ఊతమివ్వనుందని ఇండస్ట్రీ వర్గాలంటున్నాయి. మరింత సరళమైన, పారదర్శకమైన, సమగ్ర పన్ను వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు తాజా సంస్కరణలు దోహదపడనున్నాయని మహీంద్రా గ్రూప్ సీఈఓ, ఎండీ డాక్టర్ అనిశ్ షా అన్నారు.

రియల్టీ, మౌలిక రంగాలకు బూస్ట్ : సిమెంట్, స్టీల్‌పై జీఎస్‌టీని 28 శాతం నుంచి 18 శాతం తగ్గించడం రియల్ ఎస్టేట్, మౌలిక రంగాల నిర్మాణ వ్యయాలను గణనీయంగా తగ్గించనుందని నరెడ్కో జాతీయ అధ్యక్షుడు, హీరానందిని గ్రూప్ చైర్మన్ నిరంజన్ హీరానందిని అన్నారు. ముఖ్యంగా అందుబాటు గృహ ప్రాజెక్టులకు లబ్ధి చేకూరనుందని, నిర్మాణ వ్యయం తగ్గితే కొనుగోలుదారులకు ఈ గృహాలు మరింత తక్కువ ధరకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు.

వికసిత్ భారత్ లక్ష్యానికి తోడ్పాటు: 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశాల సరసన చేర్చాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసం జీడీపీ ఏటా 7 శాతానికి పైగా వృద్ధిని నమోదు చేయాల్సిన అవసరం ఉంది. ట్రంప్ 50 శాతం సుంకాలతో ఎగుమతి ఆధారిత రంగాల వ్యాపారంపై ప్రభావం చూపనున్న తరుణంలో జీఎస్‌టీ రేట్ల తగ్గింపు దేశీయంగా వినియోగాన్ని పెంచి వృద్ధి రేటుకు అండగా నిలవనుందని హీరానందాని అన్నారు.

స్టాక్ మార్కెట్ పరుగే

జీఎస్‌టీ నిర్ణయం గురువారం స్టాక్‌మార్కెట్‌కు పెద్ద ఉత్తేజం కావచ్చునని మార్కెట్ నిపుణులంటున్నారు. ఇటీవల కాలంలో ఈక్విటీ, ఫారెక్స్ మార్కెట్లు భారీ ఆటుపోట్లు ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో మార్కెట్ తాత్కాలికంగా ఊపిరి తీసుకోవడం ఖాయమని, గురువారం మార్కెట్ సానుకూలంగా స్పందించవచ్చునని పరిశీలకులన్నారు.

చిన్న కార్ల ధరలు ఎంత తగ్గొచ్చు..?

4 మీటర్లలోపు వాహనాల విభాగంలో 1200 సీసీ వరకు పెట్రోల్ కార్లపై ప్రస్తుతం 28 శాతం జీఎస్‌టీతోపాటు ఒక శాతం సెస్సు కూడా చెల్లించాల్సి ఉంటుంది. 1500 సీసీ వరకు డీజిల్ కార్లపై కేంద్రం 28 శాతం జీఎస్‌టీతోపాటు 3 శాతం సెస్సు వసూలు చేస్తోంది. ఈ విభాగ కార్లను తాజాగా 18 శాతం శ్లాబులో చేర్చారు. దీంతో చిన్న, హ్యాచ్‌బ్యాక్ మోడళ్ల ధరలు 8-10 శాతం వరకు తగ్గవచ్చని అంచనా వేసింది. మారుతి సుజుకీ చిన్న కారు ఆల్టో కే10 ఎక్స్‌షోరూమ్ ధర రూ.4..23 లక్షల నుంచి రూ.3.89 లక్షలకు తగ్గే అవకాశం ఉంది. హ్యుండయ్ హ్యాచ్‌బ్యాక్ మోడల్ గ్రాండ్ ఐ10 మోడల్ రేటు రూ.5.98 లక్షల నుంచి రూ.5.51 లక్షలకు దిగిరావచ్చు. రెనో క్విడ్ ఎక్స్ షోరూమ్ ధర కూడా రూ.40,000 వరకు తగ్గవచ్చని అంచనా.

బంగారం @ రూ.1.07 లక్షలు

వరుసగా 8 రోజుల్లో రూ.6,900 అప్



పసిడి సరికొత్త జీవనకాల పతాక స్థాయికి ఎగబాకింది. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి (99.9 శాతం స్వచ్ఛత) బంగారం ధర మరో రూ.1,000 పెరిగి రూ.1,07,070కి చేరింది. 99.5% స్వచ్ఛత గల బంగారం రేటు కూడా అదే స్థాయిలో ఎగబాకి రూ.1,06,200కి చేరుకుంది. కిలో వెండి మాత్రం ఎలాంటి మార్పు లేకుండా రూ.1,26,100 పలికింది. బంగారం ధరలు పెరగడం వరుసగా ఇది ఎనిమిదో రోజు. గడిచిన 8 రోజుల్లో తులం బంగారం రూ.6,900 పెరిగింది. అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ ఈ నెలలో ప్రామాణిక వడ్డీరేట్లను మరో 0.25% తగ్గించవచ్చన్న అంచనాలతోపాటు అంతర్జాతీయ భౌగోళిక ఉద్రిక్తతలు, వాణిజ్య అనిశ్చితులు బంగారం, వెండి ధరలకు ఆజ్యం పోస్తున్నాయి. ఇంటర్నేషనల్ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం ధర రేటు తొలిసారిగా 3,600 డాలర్ల మైలురాయిని దాటింది. ఒకదశలో 3,622 డాలర్ల వద్ద ఆల్‌టైం ఇంట్రాడే గరిష్ఠాన్ని నమోదు చేసింది. సిల్వర్ 41.35 డాలర్ల స్థాయిలో ట్రేడైంది. అంతర్జాతీయంగా వీటి ధరలు ముందు ముందు మరింత ఎగబాకవచ్చని బులియన్ నిపుణులు భావిస్తున్నారు.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



4 తేదీ			
హైదరాబాద్	535	విజయవాడ	570
వరంగల్	537	గోదావరి	570
చిత్తూరు	578	విశాఖపట్నం	575
		డజను గుడ్లు రూ. 72	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	98	విజయవాడ	127
వరంగల్	98	గుంటూరు	115
కరీంనగర్	98	ఒంగోలు	115
మహబూబ్‌నగర్	98	చిత్తూరు	90
కర్నూలు	98	నెల్లూరు	95
విశాఖపట్నం	131	అనంతపురం	95
గోదావరి	127		

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,06,970 ▲	98,050 ▲	1,37,000 ▲
విజయవాడ	1,09,000 ▲	1,03,000 ▲	1,26,700 ▲
విశాఖపట్నం	1,09,430 ▲	97,250 ▲	1,37,000 ▲
రాజమండ్రి	1,06,960 ▲	98,050 ▲	1,26,400 ▼
ప్రొద్దుటూరు	1,07,200 ▲	98,620 ▲	1,26,000 ▲
ముంబై	1,06,020 ▲	97,120 ▲	1,23,220 ▲

మారుతి కొత్త కారు విక్టోరిస్

న్యూఢిల్లీ: దేశంలో అతిపెద్ద కార్ల విక్రయ కంపెనీ మారుతి సుజుకీ ఇండియా తన స్పోర్ట్స్ యుటిలిటీ వెహికిల్ (ఎస్‌యూవీ) పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరించింది. ఈ విభాగంలో బ్రెజ్జా, ఫ్రాంక్స్, జిమ్నీ, గ్రాండ్ విటారా వంటి మోడళ్లను విక్రయిస్తున్న కంపెనీ.. విక్టోరిస్ పేరుతో మరో కాంపాక్ట్ ఎస్‌యూవీని బుధవారం ఆవిష్కరించింది. హ్యుండయ్ క్రెటా, కియా సెల్టోస్, హోండా ఎలివేట్, టయోటా హైరైడర్, టాటా కర్వ్, స్కోడా కుషాక్, ఫోక్స్‌వేగన్ టైగున్‌కు పోటీగా ఈ కారును మార్కెట్లోకి ప్రవేశపెడుతోంది. 1.5 లీటర్ పెట్రోల్, సీఎన్‌జీ, హైబ్రిడ్ ఇంజన్ ఆప్షన్లతో కూడిన ఈ కారును అరెనా షోరూమ్స్ ద్వారా విక్రయించనున్నట్లు కంపెనీ తెలిపింది. మొత్తం ఆరు వేరియంట్లు, పది రంగుల్లో లభించనున్న ఈ కారులో మారుతి పలు ఆధునిక ఫీచర్లను అందుబాటులోకి తెచ్చింది. రూ.11,000తో బుకింగ్ సౌకర్యాన్ని ప్రారంభించిన కంపెనీ.. కారు ధరను త్వరలోనే ప్రకటించనుంది. దీని ప్రారంభ ధర రూ.9.75 లక్షల స్థాయిలో ఉండవచ్చని అంచనా. భద్రతకు సంబంధించి ఈ కారుకు 5-స్టార్ భారత్ ఎన్‌క్యాప్ సేఫ్టీ రేటింగ్ లభించినట్లు సంస్థ తెలిపింది.

సెన్సెక్స్ 410 పాయింట్లు అప్

తొలుత తడబాటు.. ఆఖర్లో జోరు

ముంబై: స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం ట్రేడింగ్‌లో మధ్యాహ్నం వరకు లాభనష్టాల మధ్య ఊగిసలాడినప్పటికీ, ఆఖరి గంటలో భారీగా పుంజుకున్నాయి. దాంతో సెన్సెక్స్ 409.83 పాయింట్ల వృద్ధితో 80,567.71 వద్ద, నిఫ్టీ 135.45 పాయింట్ల పెరుగుదలతో 24,715.05 వద్ద ముగిశాయి. జీఎస్‌టీ మండలి సమావేశంలో తీసుకోబోయే నిర్ణయాలపై ఆశాభావంతోపాటు మెటల్ షేర్లలో ర్యాలీ ఇందుకు దోహదపడ్డాయి. సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో 21 రాణించాయి. టాటా స్టీల్ షేరు 5.90 శాతం ఎగబాకి సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 0.90% శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.63% ఎగబాకాయి. రంగాలవారీ సూచీల్లో మెటల్ 3.08 శాతం పుంజుకోగా.. కమోడిటీస్, హెల్త్‌కేర్ ఒక శాతానికి పైగా పెరిగాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు మరో రూ.1,666.46 కోట్ల నికర అమ్మకాలకు పాల్పడగా.. దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు నికరంగా రూ.2,495.33 కోట్ల కొనుగోళ్లు జరిపారు. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి ఆల్‌టైం కనిష్ఠ స్థాయి నుంచి కాస్త కోలుకుంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 9 పైసలు పెరిగి రూ.88.06 వద్ద ముగిసింది.

హైదరాబాద్-ఆమ్‌స్టర్‌డామ్ మధ్య డైరెక్ట్ విమాన సర్వీసు

కేఎల్‌ఎం రాయల్ డచ్ ఎయిర్‌లైన్స్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): నెదర్లాండ్ కేంద్రంగా పనిచేసే కేఎల్‌ఎం రాయల్ డచ్ ఎయిర్‌లైన్స్ మన దేశంలో తన కార్యకలాపాలను మరింత విస్తరిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం హైదరాబాద్ నుంచి నెదర్లాండ్స్ రాజధాని ఆమ్‌స్టర్‌డామ్‌కు డైరెక్ట్ విమాన సర్వీసులు ప్రారంభించింది. వారానికి మూడు రోజులు ఈ సర్వీసులు నడుస్తాయని కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మార్టెన్ స్టీనెన్ చెప్పారు. బెంగళూరు, ఢిల్లీ, ముంబై తర్వాత భారత్‌లో హైదరాబాద్ తమకు నాలుగో ప్రవేశ ద్వారమని తెలిపారు. ప్రస్తుతం ఈ నాలుగు నగరాల నుంచి ఆమ్‌స్టర్‌డామ్ వారానికి 24 విమాన సర్వీసులు నడుపుతోంది. వింటర్ సీజన్‌లో ఈ సర్వీసులను 27కు పెంచనున్నట్టు మార్టెన్ స్టీనెన్ చెప్పారు. ఫార్మా, ఐటీ కంపెనీలకు కేంద్రంగా ఎదిగిన హైదరాబాద్ నుంచి సరుకు రవాణాకు అద్భుత అవకాశం ఉందన్నారు. బోయింగ్ 777-200ఈఆర్ విమానాలతో ప్రారంభించిన హైదరాబాద్-అమెస్టర్‌డ్యామ్ విమాన సర్వీసులో వివిధ తరగతుల్లో 288 మంది ప్రయాణించ వచ్చని కేఎల్‌ఎం రాయల్ డచ్ ఎయిర్‌లైన్స్ అధికారులు చెప్పారు.

హైదరాబాద్‌లో యునిస్పేస్ మెగాస్టోర్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : నిర్మాణ, నిర్మాణ పరికరాల రంగంలోని అపర్ణా ఎంటర్‌ప్రైజెస్ (ఏఈఎల్) హైదరాబాద్‌లోని మియాపూర్‌లో యునిస్పేస్ మెగాస్టోర్‌ను ప్రారంభించింది. ఇది ఆసియాలోనే అతి పెద్ద స్టోర్ అని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అశ్విన్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. తమ రిటైల్ విస్తరణలో భాగంగా బెంగళూరు, ఢిల్లీ, ముంబై నగరాల్లో కూడా ఇదే తరహా స్టోర్లు ప్రారంభించాలనుకుంటున్నట్టు చెప్పారు. భవన నిర్మాణంలో ఉపయోగించే 20 రకాల వస్తువులకు ఇది వన్ స్టాప్ సొల్యూషన్‌గా ఉంటుందని కంపెనీ వైస్ ప్రెసిడెంట్ శ్రేయాస్ త్రివేది వెల్లడించారు. కస్టమర్లకు ఇంటి డిజైన్, నిర్మాణం, ఆధునీకరణ వంటి సేవలన్నీ ఒకే ఛత్రం కింద అందించాలన్నది తమ కాన్సెప్ట్ అని ఆయన చెప్పారు. ఇది కస్టమర్లకు సరికొత్త అనుభూతిని అందిస్తుందని ఆయన అన్నారు.

యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న రైతులు

నల్లగొండ రూరల్: రైతులు యూరియా కోసం ఎరువుల దుకాణాల వద్ద అరిగోస పడుతున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు నెలలుగా యూరియా కోసం రైతులు ఇబ్బంది పడుతున్నారని, సమయానికి పైరుకు యూరియా అందించక పోతే పంటలపై ప్రభావం పడుతుందని అన్నారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ తుమ్మల రాధలింగస్వామి, బడుపుల శంకర్ పాల్గొన్నారు.

ప్రతి నేత కార్మికుడికి న్యాయం చేయాలి: కంచర్ల

నల్లగొండ: పొదుపు పథకం ద్వారా అర్హులైన ప్రతి నేత కార్మికుడికి న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జౌళిశాఖ ఉన్నతాధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో నేతన్నలను అయోమయానికి గురి చేస్తుందని, అర్హులైన వారిని పథకంలో చేరకుండా కుట్ర చేస్తుందన్నారు. చేనేత పొదుపు పథకానికి రూ. 30కోట్లు అవసరం ఉందన్నారు. కార్మికులకు అండగా ఉంటామని అధైర్య పడవద్దని విజ్ఞప్తి చేశారు.

శోభాయాత్రకు సన్నాహాలు

(5వ పేజీ తరువాయి)

అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు చేస్తున్నారు. హాలియా, దేవరకొండ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే వాహనాలను ఈద్గా నుంచి మునుగోడు బైపాస్, ఐటీ హబ్ మీదుగా దారి మళ్లిస్తారు. మి ర్యాలగూడ నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలను తిప్పర్తి, నకిరేకల్, నార్కట్‌పల్లి మీదుగా హైదరాబాద్ వైపు మళ్లిస్తారు. హైదరాబాద్ నుంచి మిర్యాలగూడకు వెళ్లే వాహనాలను నార్కట్‌పల్లి, నకిరేకల్, తిప్పర్తి మీదుగా హైదరాబాద్ వెళ్లేలా చూస్తారు. హైదరాబాద్ నుంచి హాలి యా, దేవరకొండకు వెళ్లే వాహనాలను ఐటీ హబ్ నుంచి మునుగోడు రోడ్డు బైపాస్, ఈద్గా మీదుగా మళ్లిస్తారు. దేవరకొండ నుంచి మిర్యాలగూడకు వెళ్లే వాహనదారులను డీఈవో కార్యాలయంల నుంచి మళ్లించనున్నా రు. నల్లగొండ పట్టణంలో తొమ్మిది అడుగులలోపు విగ్రహాలు వల్లభరావు చెరువులో నిమజ్జనం చేయనుండగా, అంతకు మించి ఎత్తు ఉన్న వి గ్రహాలను 14వ మైలు వద్ద నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేశారు. ఇప్పటి కే జిల్లాలో ఉన్న అన్ని గణేశ్ మండపాలకు జియోట్యాగింగ్ చేసి వారికి కేటాయించిన నెంబర్లతో శోభాయాత్రలో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.

శోభాయాత్రలో భక్తులు పాటించాల్సిన నిబంధనలు

- శోభాయాత్ర జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్ ఉంటుంది. ప్రజలు దానికి అనుగుణంగా వాహనాలను మళ్లించాలి.
- గణపతి విగ్రహాలను తీసుకెళ్లే వాహనాలను చెకప్ చేయించుకోవాలి.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

ఎస్పీ శరత్ చంద్రపవార్



జిల్లాలో గణేశ్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అందుకోసం పోలీస్‌శాఖ ప్రత్యేకంగా నిర్వాహకులకు ఇప్పటికే పలు సూచనలు చేసింది. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. నిబంధనల సందర్భంగా డీజేలు, సౌండ్ సిస్టమ్‌లు, బాణసంచాలు కాల్చడం వంటివి చేయకూడదు. ముఖ్యంగా నిమజ్జన సమయంలో సంయమనం పాటించాలి. నిఘా నీడలో శోభాయాత్రను నిరంతరం పర్యవేక్షిస్తాం.

- మద్యం తాగి వాహనాలను నడపకూడదు. వాహనాలు నడిపే వారికి పోలీసులు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహిస్తారు.
- డీజేలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు. టపాకాయలు కాల్చవద్దు. మహిళలు విలువైన వస్తువులు ధరించకుండా ఉంటే మేలు.
- ఊరేగింపుల్లో చిన్న పిల్లలు తప్పిపోయే అవకాశం ఉంటుంది. తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి.
- నిమజ్జనం జరిగే ప్రాంతాలైన చెరువులు, కాల్వల వద్దకు చిన్న పిల్లలను అనుమతించరు.
- మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తే పోలీసులు చర్యలు తీసుకుంటారు. ఆకతాయిలపై షీటీం బృందాలు నిఘా ఉంటుంది.

పంట వచ్చింది.. ఫ్యాక్టరీ రాలే!

(5వ పేజీ తరువాయి)

ప్లాంట్ నిర్మాణం పూర్తయితే ఉమ్మడి జిల్లాలోని నల్లగొండ, సూర్యాపేట జిల్లాల ఆయిల్‌పామ్ రైతుల నుంచి ఈ సంస్థ గెలలను కొనుగోలు చేస్తుంది. యాదాద్రి జిల్లాకు సంబంధించి ఆయిల్‌పామ్ మార్కెటింగ్‌ను ఆయిల్‌ఫెడ్ సంస్థ పర్యవేక్షిస్తోంది. సిద్ధిపేట జిల్లాలో నిర్మితమయ్యే ప్లాంటుకు యాదాద్రి జిల్లా నుంచి గెలలను విక్రయించేలా ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రస్తుతం మండలాల్లో సేకరణ కేంద్రాలు

ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని జిల్లాలో సరైన సమయంలో ప్రారంభించకపోవడం, ఈ ఏడాది స్వల్ప పరిమాణంలో దిగుబడులు రావడం మొదలవడంతో పతంజలి సంస్థనే రైతుల నుంచి గెలలు కొనుగోలు చేస్తోంది. అందుకు ప్రతీ మండల కేంద్రంలో సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసింది. ప్రభుత్వం అక్కడే రైతుల నుం చి గెలలను కొనుగోలు చేసి ఖమ్మం జిల్లాలోని దమ్మపేట పామాయిల్ ఫ్యాక్టరీ కి తరలిస్తోంది. యాదాద్రి జిల్లా నుంచి ఆయిల్‌ఫెడ్ కొనుగోళ్లు చేస్తోంది. ప్రస్తు తం గెలల ధర మెట్రిక్‌టన్నుకు రూ.19,107ఉండగా, ఆగస్టు వరకు ఈ ధర రూ. 18052 గా ఉంది. ఈ నెలలో ధర పెరగడంతో రైతులకు కొంత ఊరట కలిగింది.

ఉమ్మడి జిల్లాలో మొదలయిన దిగుబడులు

ఉమ్మడి జిల్లాలో నాలుగేళ్ల క్రితం సాగుచేసిన ఆయిల్‌పామ్ తోటల నుంచి దిగుబడులు మొదలయ్యాయి. ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో 14వేల ఎకరాలు, సూర్యాపేటలో 4వేల ఎకరాలు, యాదాద్రి జిల్లాలో 5వేల ఎకరాలు కలిపి మొత్తం 23 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగవుతోంది. అందులో దాదాపు 5వేల ఎకరాల్లో ఈ ఏడాది దిగుబడి మొదలైంది. లేత తోటలు కావడంతో ఎకరాకు 3 నుంచి 4 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తోందని ఉద్యానశాఖ అధికారులు, రైతులు తెలిపారు. సేకరణ కేంద్రాల వద్ద కొనుగోళ్లు చేస్తున్న పతంజలి సంస్థ రెండు రోజుల్లో చెల్లింపులు కూడా చేస్తోందని రైతులు చెబుతున్నారు. ప్లాంట్ కూడా స్థానికంగా ఏర్పాటు చేస్తే మరింత ధర వచ్చే అవకాశం ఉంటుందని, అదేవిధంగా రైతులకు సైతం శాశ్వతంగా మార్కెటింగ్ ఇబ్బందులు ఉండవనే భరోసా లభిస్తుందని, ప్లాంట్ ఏర్పాటుపై ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

పొనుగోడులో పడకేసిన పారిశుధ్యం



డ్రైనేజీ కాల్వలో పేరుకుపోయిన చెత్తాచెదారం

కనగల్: మండలంలోని పొనుగోడు గ్రామంలో పారిశుధ్యం పడకేసింది. మురుగునీటి కాల్వల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. రోజుల తరబడిగా కాల్వలను శుభ్రం చేయకపోవటంతో చెత్తాచెదారం చేరి డ్రైనేజీ నీరు బయటికి వెళ్లేదారి లేకుండాపోయింది. ఇళ్ల మధ్య, వీధుల వెంట మురుగునీరు పారుతుండటంతో దుర్గంధం వెదజల్లుతోంది. కాల్వల్లో మురుగునీటిలో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. దీంతో గ్రామస్థులు మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అంతంత మాత్రంగానే ఉంది. గ్రామ పంచాయతీ సిబ్బంది మురుగుకాల్వల నిర్వహణపై శ్రద్ధ చూపడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కాల్వలను శుభ్రం చేసి పారిశుధ్య చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. గ్రామంలో ఫాగింగ్ చేసి దోమల బెడద తొలగించాలని మొరపెట్టుకుంటున్నారు.

పెరిక గోపాల్ సేవలు మరువలేనివి

- **మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిషోర్**



గోపాల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణ అభివృద్ధికి డీసీసీ మాజీ అధ్యక్షుడు పెరిక గోపాల్ ఎంతో కృషి చేశారని, ఆయన సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్‌లు అన్నారు. పెరిక గోపాల్ వర్ధంతిని పురస్కరించుకుని ప్రకాశంబజారులో గల పెరిక గోపాల్, పెరిక రాజరత్నం విగ్రహాలకు బుధవారం పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి పెరిక గోపాల్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల్ కుమారులు ఉమామహేశ్వర్ రాజు, పెరిక కరణ్ జయరాజ్, పెరిక వినాయకరాజ్, మహనీయుల ఆశయ సాధన సేవా సంఘం అధ్యక్షుడు కత్తుల జగన్ కుమార్, కత్తుల తులసీదాస్, మాస్ పట్టణ అధ్యక్షుడు ఇరిగి ప్రసాద్, కందుల లక్ష్మయ్య, చింత శివరామకృష్ణ, కొప్పుల అశోక్, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు రజీయుద్దీన్, చింతా ముత్యాల్‌రావు, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, తీగల జాన్‌శాస్త్రీ, టీఎన్జీవోస్ నాయకులు రాజు, జయరాజు, జైపాల్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు కోటి, ఎంఈఎఫ్ నాయకుడు మామిడి సైదులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, మునాస వెంకన్న, మాజీ కౌన్సిలర్ ఖయ్యూం బేగ్, అభిమన్యు శ్రీనివాస్, రమేష్, పడిదల నవీన్‌కుమార్, రేకల సైదులు,దుబ్బ అశోక్ సుందర్, దుబ్బ రూప, పెరిక రాజు, పెరిక నర్సింహ, పెరిక వెంకటేశ్వర్లు, ముంతాజ్ అలీ, మహేష్, శివ, షేక్ యూసుఫ్ పాల్గొన్నారు.

నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం



సీసీ కెమెరాను ప్రారంభిస్తున్న సీఐ రాఘవరావు, ఎస్ఐ సైదాబాబు

నల్లగొండ రూరల్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : నేరాల నియంత్రించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని టూటౌన్ సీఐ రాఘవరావు అన్నారు. మండలంలోని రెడ్డికాలనీలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ రూరల్ ఎస్ఐ సైదాబాబుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎలుక శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కార్యదర్శి అనుష, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ లాజర్, సిబ్బంది తిరుమలేష్, జానకీరాములు పాల్గొన్నారు.

17న విశ్వకర్మ యజ్ఞం జయప్రదం చేయాలి



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న విశ్వ కర్మ సంఘం నాయకులు

రామగిరి, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): లోక కళ్యాణార్థం కోసం ఈనెల 17న స్థానిక విశ్వబ్రాహ్మణ వసతి గృహంలో నిర్వహించే యజ్ఞోత్సవాన్ని జయప్రదం చేయాలని యజ్ఞకమిటీ అధ్యక్షుడు కూరెళ్ల రమణాచారి, ప్రధాన కార్యదర్శి కాసోజు శంకరాచారి కోరారు. స్థానిక విశ్వబ్రాహ్మణ వసతి గృహంలో బుధవారం కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. యజ్ఞ మహోత్సవానికి రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కాసు విశ్వనాథం, రాచకొండ గిరి, కూరెళ్ల సత్యనారాయణచారి, రాగి పని, విష్ణుమూర్తి, కన్నె కంటి సత్యనారాయణ చారి, కొండూరు పుల్లయ్య చారి, అనుముల రత్నాచారి, పెరికేటి వెంకటాచారి ఉన్నారు

కనగల్ ఇన్‌చార్జి ఎంపీవోగా వీరబాబు

కనగల్, సెప్టెంబరు 3: (ఆంధ్రజ్యోతి): కనగల్ పంచాయతీ కార్యదర్శి వీరబాబు మండల ఇన్‌చార్జి ఎంపీవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుమలత, వివిధ గ్రామాల కార్యదర్శులు వీరబాబుకు అభినందనలు తెలిపారు. శాలువా కప్పి సత్కరించారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

శాలిగౌరారం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన మాదిగ సామాజిక వర్గానికి బట్ట చిన్న సైదులు, బట్ట సాయి కుమార్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు బకరం శ్రీనివాస్ మాదిగ అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీవన ఉపాధి కోసం వైన్స్‌లో పని చేస్తున్న సైదులు, సాయి కుమార్‌పై గత నెల 3వ తేదీన బీజేపీ మండల అధ్యక్షుడు తోట వినోద్ పదవిని అడ్డం పెట్టుకొని దాడి చేయడం కాకుండా బెదిరింపులకు పాల్పడుతున్నాడన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మాచర్ల సుదర్శన్, బోడ అరుణ్, వంగూరి ప్రసాద్ మాదిగ, బట్ట శ్రీను, పనికెర కమలాకర్, గూని వెంకటయ్య, నకరికంటి వెంకట రత్నం, వేముల శ్రీకాంత్ పాల్గొన్నారు.

రక్త గ్రూపులపై విద్యార్థులకు అవగాహన

కనగల్, సెప్టెంబరు 3:(ఆంధ్రజ్యోతి): కనగల్ హైస్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థులకు సైన్స్ టీచర్ జానయ్య, పీహెచ్‌సీ ల్యాబ్ టెక్నీషియన్ మహ్మద్ సుబూర్ విద్యార్థులకు రక్త గ్రూప్‌లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనుషుల్లో కలిగిన గ్రూపుపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సృజనకుమారి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చండూరు, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): కల్యాణలక్ష్మి పథకం నిరుపేదలపాలిట వరమని తహసీల్దార్ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 39మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఓంకారం, కోడి శ్రీనివాసులు, అజయ్, లింగస్వామి, రజినీకాంత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులతో అధికారులు, ప్రజా ప్రతినిధులు

భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న వేడుకలు



చండూరు: హోమ పూజల్లో పాల్గొన్న భక్తులు

చండూరు, సెప్టెంబరు3 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. పూజలు, హోమాలు, అన్నదానాలు కొనసాగుతున్నాయి. చండూరులోని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్మాణంలోఉన్న వాసవి కన్యకామేశ్వరీ దేవాలయంలో ప్రత్యేక పూజలు, గీతా యజ్ఞం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ రాజకుమారి దంపతులు కమిటి సభ్యులు సముద్రాల వెంకన్న, గార్లపాటి వెంకన్న, గంగిశెట్టి మారయ్య, శ్రీనివాస్, దాచెపల్లి సంపత్, తాడిశెట్టి సంతోష్, దేవాలయం కమిటీ చైర్మన్ తేలుకుంట్ల జానయ్య, తడకమళ్ల శ్రీధర్, రాంబాబు పాల్గొన్నారు.

కేతేపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. గణేష్ విగ్రహాల వద్ద స్థానిక యువకులు, నాయకులు పూజలు నిర్వహిస్తున్నారు.



నల్లగొండ పట్టణంలోని శివాజీనగర్‌లో అన్నదానంలో పాల్గొన్న భక్తులు

కనగల్ : మండలంలోని వివిధ గ్రామాల్లో గణేషుడి నిమజ్జనోత్సవాలు వైభవంగా నిర్వహించారు. కాగా పలు గ్రామాల్లో వినాయక మండపాల వద్ద దాతల సహకారంతో ఉత్సవ కమిటీ సభ్యులు అన్నప్రసాద వితరణ చేపట్టారు.

మర్రిగూడ : మండలంలోని కుదాభక్ష్‌పల్లి గ్రామ వినాయక మండపాల నిర్వాహకులకు క్యారం బోర్డులను మాజీ జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి సహకారంతో బుధవారం పందుల పాండు గౌడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జంగయ్య, పోతరాజు జావెద్, యాదమ్మ, యాడేయ్య, నరసింహ, గిరీష్‌లు ఉన్నారు.

ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీ, పునరావాసం కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మర్రిగూడ, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతీ ఒక్కరికి ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీతో పాటు పునరావాసం కల్పించాలని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు రామిడి వెంకట్ రమణారెడ్డి అన్నారు. బుధవారం మర్రిగూడలో విలేకరులతో మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చర్లగూడం రిజర్వాయర్‌లో ముంపునకు గురైన గ్రామాల బాధితులకు ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీ, పునరావాసం కల్పించడంలో అధికారులు తిరకాసులు పెడుతున్నారన్నారు. రిజర్వాయర్‌లో ముంపునకుగురైన గ్రామాల్లో ఇరిగేషన్ అధికారులు ఇంటింటికి (గడప గడపకు) తిరుగుతూ ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీకి, పునరావాసం, పరిహారంకు అర్హులని ప్రతి ఇంటికి డీఐఎల్ఎస్ నంబర్లు(డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం) ద్వారా నంబర్లు వేశారన్నారు. ఇప్పుడు ఈ పథకానికి అనర్హులని అనడం బాధాకరమన్నారు. ఈ రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా నాలుగు గ్రామాలైన నర్సిరెడ్డి గూడెం, చెర్లగూడెం, వెంకిపల్లి, వెంకెపల్లి తండాలు పూర్తిగా ముంపునకు గురయ్యాయని అన్నారు. ఇప్పటికి 120 మంది ఈ పథకానికి అర్హులైన వారు ఉన్నారని తెలిపారు. అధికారులు తిరకాసులు పేట్టకుండా డీఎల్ ఐఎస్ ద్వారా అర్హులుగా గుర్తించిన వారికి ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీ, పునరావాసం అందించాలని డిమాడ్ చేశారు. సమావేశంలో జిల్లా బీఆర్ఎస్ ప్రచార కార్యదర్శి కోలుకులపల్లి యాదయ్య, రమేష్, నరసింహ, మల్లేష్ ఉన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి: సీపీఎం



ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

మర్రిగూడ, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాలలో సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల పార్టీ కార్యదర్శి ఏరుపుల యాదయ్య డిమాండ్ చేశారు. మండల సమస్యలు పరిష్కరించాలని బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, డిప్యూటీ తహసీల్దార్ నిర్మలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండలం కార్యదర్శి యాదయ్య మాట్లాడుతూ ప్రత్యేక అధికారులు పాలన వలన గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కావటం లేదన్నారు. వర్షాలు కురుస్తున్నందున డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారాయని, సీసీ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గుంతల్లో నీరు చేరి దోమలకు నిలయంగా మారి ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నల్వోజ్ రామలింగచారి, యాదయ్య, రాఘవేంద్ర, నరసింహ, వెంకటయ్య, ఎల్లయ్య పలువురు ఉన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న జీపీ కార్మికులు, సీఐటీయూ నాయకులు

మునుగోడు, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సీఐటీయూ పిలుపు మేరకు బుధవారం ఎంపీడీవో యుగంధర్‌రెడ్డిని కలిసి జీపీ కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ జీపీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవటం సరికాదన్నారు. ఇప్పటికైనా పట్టించుకొని సమస్యలు తీర్చాలని, లేకుంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆర్. యాదగిరి, కె. సత్యనారాయణ, జలంధర్, ఎర్ర అరుణ, లింగయ్య, సంపూర్ణ, పావని అండాలు, నరిసింహ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ ఎంపీడీవోగా వసంత లక్ష్మి

గట్టుప్పల్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): గట్టుప్పల్ మండల ఎంపీడీవోగా వసంత లక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె మేడ్చల్ జిల్లా ఎంపీడీవోగా పని చేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు చండూరు మండల పంచాయతీ అధికారి జూలకంటి మాధవరెడ్డి ఇన్‌చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించారు. బుధవారం ఎంపీడీవో వసంతలక్ష్మికి బాధ్యతలు అప్పగించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నామని జగన్నాథం, కాంగ్రెస్ నాయకులు రావుల రమేష్, కర్నాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



విద్యార్థులకు షీల్డ్స్ అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

కట్టంగూరు, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): క్రీడల ద్వారా మానసికోల్లాసంతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ ఉన్న వెలుగులోకి వస్తుందని ఎంపీడీవో జ్ఞానప్రకాష్‌రావు అన్నారు. కట్టంగూరులోని జడ్పీ హైస్కూల్‌లో బుధవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్జీఎం మండలస్థాయి అండర్ -14, అండర్ -17 విభాగాల్లో బాలబాలికలకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పాఠశాల స్థాయిలో రెండురోజుల పాటు జరిగే ఈ క్రీడా పోటీల్లో మొదటి రోజు బుధవారం బాలికల క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులను నియోజకవర్గస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనడానికి పంపిస్తామని ఎంఈవో అంబటి అంజయ్య తెలిపారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన బాలికలకు లయన్స్ క్లబ్ కట్టంగూరు వారు షీల్డ్‌లను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సభ్యులు రెడ్డిపల్లి సాగర్, శంభు లింగారెడ్డి, బసవోజు వినోద్‌కుమార్, శ్రీనివాస్, పీఈటీలు పుల్లయ్య, మాణిక్యం, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

నల్లగొండరూరల్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలే సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం అన్నెపర్తి గ్రామంలో ఆ సంఘం గ్రామకమిటీ ఆధ్వర్యంలో జిల్లా మహాసభలను పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బిల్డింగ్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించేందు జిల్లా మహాసభలో విధివిధానాలు రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మర్రి హుస్సేన్, మామిడి అంజయ్య పాల్గొన్నారు.

దిగుమతి సుంకం రద్దు ఉపసంహరించుకోవాలి



తహసీల్దార్ నరేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

మునుగోడు, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ముడిపత్తిపై 11 శాతం దిగుమతి సుంకాన్ని రద్దు చేయాలనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురిజ రామచంద్రం డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చాతో పాటు తెలంగాణ రైతు సంఘం దేశవ్యాప్త పిలుపు మేరకు బుధవారం తహసీల్దార్ నరేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆత్మహత్య చేసుకున్న బాధిత కుటుంబాలకు రూ. 25లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, నాయకులు బండమీది యాదయ్య, బొమ్మరబోయిన లాలు, దుబ్బ వెంకన్న, ముత్తయ్య, రాంబాబు, నత్తిరెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	586.10 (300.8385)	52,011	52,011
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.66 (4.11)	1971.05	2340.30
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	171.356 (40.3045)	35,818	2,100

చికెన్ ధరలు | లైవ్ : రూ.120 | డ్రెస్ : రూ.190 | స్కిన్‌లెస్ : రూ.200

పంట వచ్చింది..

ఫ్యాక్టరీ రాలే!



- జిల్లాలో పెరుగుతున్న ఆయిల్‌పామ్ సాగు
- పతంజలి కంపెనీ ఫ్యాక్టరీ నిర్మాణంలో జాప్యం
- అనుముల మండలం కొత్తలూరు వద్ద ప్లాంటు ఏర్పాటుకు సన్నాహాలు
- నెలరోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయనే అంచనా
- జిల్లాలో ప్రారంభమైన ఆయిల్‌పామ్ దిగుబడులు

ఉమ్మడి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగుకు రైతులు మొగ్గు చూపుతుండటంతో ఏటా పంట విస్తీర్ణం పెరుగుతోంది. ఈ ఏడాది నుంచి పంట దిగుబడి కూడా ప్రారంభమైంది. ఆయిల్‌పామ్ సాగును సుస్థిరం చేసేందుకు ప్రతీ ఉమ్మడి జిల్లాలో కనీసం ఒక పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్లాంట్ ఏర్పాటు చేస్తే రైతులకు మార్కెటింగ్ విషయంలో నమ్మకం పెరగడంతో పాటు, సాగుకు ఢోకా ఉండదనే భరోసా కలుగుతుంది. అయితే జిల్లాలో ప్లాంట్ ఏర్పాటుకు పతంజలి సంస్థకు ప్రభుత్వం అనుమతించగా, ఆ సంస్థ ఇప్పటి వరకు దృష్టి సారించలేదు. తాజాగా, అనుముల మండలంలో ప్లాంటు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. ఈ ఏడాది ఆయిల్‌పామ్ దిగుబడులు ప్రారంభమైన నేపథ్యంలో ఫ్యాక్టరీ కూడా అందుబాటులోకి వస్తే రైతులకు ఉపయుక్తంగా ఉంటుందని, అదే సమయంలో ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యం మేరకు ఉమ్మడి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగవుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ● ఆంధ్రజ్యోతిప్రతినిధి, నల్లగొండ

జిల్లాలోని అనుముల మండలం కొత్తలూరు వద్ద పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి పతంజలి సంస్థకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు ప్రారంభించిన మూడేళ్ల కిందే పతంజలి సంస్థకు ప్లాంట్ నిర్మాణానికి ఉద్యానశాఖ అన్ని అనుమతులు మంజూరు చేసింది. అయితే సరైన చోట భూమి అందుబాటులో లేదని, భూముల ధరలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొంటూ ఆ సంస్థ ప్లాంట్ నిర్మాణంలో ఇంత కాలం జాప్యం చేస్తూ వచ్చింది. సుమారు ఏడాది క్రితం నల్లగొండలో జరిగిన 'దిశ' సమావేశంలో అప్పటి ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ప్లాంటు నిర్మాణంలో జాప్యంపై కంపెనీ ప్రతినిధులు, ఉద్యానశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలరోజుల్లోనే ప్లాంట్ ఏర్పాటు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. అయినా ఆ సంస్థ పనులు చేపట్టడంలో అలసత్వం ప్రదర్శించింది. కలెక్టర్ ఇలా త్రిపాఠి పదే పదే సమీక్షించి, ఒత్తిడి తేవడంతో తాజాగా ఆ సంస్థ అనుముల మండలం కొత్తలూరు వద్ద 25 ఎకరాల భూమిని ఫ్యాక్టరీ నిర్మాణానికి కొనుగోలు చేసింది. నాలా కన్వర్షన్ కూడా ఇటీవలే పూర్తయింది. ఈ నెలాఖరు లేదా, వచ్చే నెల రెండో వారంలోగా ప్లాంటు నిర్మాణానికి రాందేవ్‌బాబా, మంత్రులతో శంకుస్థాపన చేయించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. అయితే కొత్తలూరు వద్ద ఎంపికచేసిన స్థలం అంత అనుకూలంగా లేదని, భవిష్యత్‌లో ప్లాంట్ విస్తరణకు అవకాశం ఉండదని, అదేవిధంగా గ్రామం మధ్యలో నుంచి రోడ్డు వెళ్లాల్సి ఉండడం, ఇరుకు రోడ్లు ఉండడంతో లారీల వంటి రవాణావాహనాలు వెళ్లడానికి సైతం ఇబ్బందికరంగా ఉంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఈ

మిగతా 8వ పేజీలో...

● నెలరోజుల్లో ప్లాంటు పనులు

కొత్తలూరు వద్ద పతంజలి సంస్థ పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే భూమి కొనుగోలుచేసి, నాలా కన్వర్షన్ కూడా చేయించింది. ఈ నెలలో ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభించేలా ఒత్తిడి తెస్తున్నాం. వచ్చే సీజన్ నాటికి జిల్లాలో ప్లాంట్ అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం ఇక్కడి రైతుల ఆయిల్‌పామ్ గెలలను పతంజలి సంస్థనే కొనుగోలు చేస్తోంది. ఎక్కడా రైతులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ ఏడాది మరో 6వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోటలను విస్తరించాలని లక్ష్యంగా నిర్ధారించాం.

\- పి.అనంతరెడ్డి, జిల్లా ఉద్యాన శాఖాధికారి



గణేశ్ నిమజ్జన

శోభాయాత్రకు సన్నాహాలు



- జిల్లా వ్యాప్తంగా 5,984 విగ్రహాల ప్రతిష్ఠ
- 5న నిమజ్జనానికి అధికారులు ఏర్పాట్లు
- 950మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు
- నిమజ్జన ప్రాంతాల్లో అందుబాటులో గజ ఈతగాళ్లు



నల్లగొండ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా 5న నిర్వహించే గణేశ్ నిమజ్జన శోభాయాత్రకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. జిల్లా వ్యాప్తంగా పోలీస్‌స్టేషన్లలో నమోదైన లెక్కల ప్రకారం 5,984 విగ్రహాలను భక్తులు ప్రతిష్ఠించారు. శోభాయాత్ర సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్‌శాఖ బందోబస్తుతోపాటు రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసింది. భద్రతకు 950మంది పోలీస్ సిబ్బందిని ఎస్పీ నియమించారు. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ పర్యవేక్షణలో అదనపు ఎస్పీ, ఐదుగురు డీఎస్పీలు, 23 మంది సీఐలు, 60మంది ఎస్‌ఐలు, 850 మందికి పైగా ఏఎస్‌ఐలు, కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఏఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొననున్నారు.

సీసీ కెమెరాల పర్యవేక్షణ నడుమ

జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలోని ప్రధాన రహదారులు ముఖ్యంగా నల్లగొండ పట్టణంతో పాటు మిర్యాలగూడ, దేవరకొండ వంటి ప్రధాన పట్టణాల్లో నిమజ్జన శోభాయాత్రను జిల్లా పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ పర్యవేక్షించనుంది. జిల్లా వ్యాప్తంగా పోలీస్‌శాఖ 'నేను సైతం', కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ఏర్పాటు చేసిన సుమారు 1,500 సీసీ టీవీ కెమెరాలను ఆయా పోలీస్‌స్టేషన్లకు ఇప్పటికే అనుసంధానం చేశారు. జిల్లాలోని ప్రధాన నిమజ్జన ప్రాంతాలైన జిల్లా కేంద్రంలోని వల్లభరావు చెరువు, మూసీ, 14వ మైలురాయి, వాడపల్లి, నాగార్జునసాగర్, దయ్యాలగండి, అడవిదేవులపల్లి, కొండభీమనపల్లి, డిండి ప్రాజెక్టుల వద్ద పోలీస్‌శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేయనుంది. అదేవిధంగా పోలీస్ పికెట్లు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. దీంతో పాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచనున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో ఏ ప్రాంతానికైనా 5 నుంచి 10 నిమిషాల వ్యవధిలో చేరుకునేందుకు పెట్రోలింగ్ వాహనాలు, బ్లూకోట్స్ సిబ్బందిని అప్రమత్తం చేయడంతోపాటు పోలీస్ అధికారులు పర్యవేక్షించనున్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా..

నిమజ్జనం జరిగే రోజు ఈనెల 5న జిల్లా కేంద్రంలో ట్రాఫిక్‌కు

మిగతా 8వ పేజీలో...



కొండభీమనపల్లి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించాలి

ఎస్పీ శరత్‌చంద్ర పవార్

దేవరకొండ, పెద్దఅడిశర్లపల్లి, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ఈనెల 5న గణేశ్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. బుధవారం దేవరకొండ పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలోని ఘనపురం, కొండభీమనపల్లి, అజ్మాపూర్ చెరువులను ఏఎస్పీ మౌనిక, ఆర్డీవో రమణారెడ్డి, అధికారులతో కలిసి పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణేశ్ శోభయాత్రకు 950 మంది సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలతోపాటు ప్రధాన రహదారుల కెమెరాలను అనుసంధానం చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా కేంద్రంలో కమాండ్ కంట్రోల్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు. దేవరకొండ, కొండభీమనపల్లి, డిండి ప్రాజెక్టుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచామని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సహకరించాలన్నారు. అనంతరం దేవరకొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీచేసి కేసుల వివరాలను సీఐ వెంకట్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల విషయంలో ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి విచారణ నిర్వహించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఆయన వెంట ఆర్డీవో రమణారెడ్డి, ఏఎస్పీ మౌనిక, దేవరకొండ, డిండి రూరల్ సీఐలు వెంకట్‌రెడ్డి, బీసన్న, మునిసిపల్ కమిషనర్ సుదర్శన్, పీఏపల్లి తహసీల్దార్ జయశ్రీ, ఎస్‌ఐ నర్సింహులు, తదితరులు ఉన్నారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

డీఎంహెచ్‌వో శ్రీనివాస్



పోలేపల్లి పల్లె దవాఖానాలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో శ్రీనివాస్

చింతపల్లి, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని వెంకటేశ్వరనగర్(మాల్) పీహెచ్‌సీ, పోలేపల్లి రాంనగర్‌లోని పల్లె దవాఖానను ఆయన తనిఖీ చేశారు. పల్లె దవాఖానాలో హైరిస్క్ కేసులు, గర్భిణుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో జ్వర సర్వే నిర్వహించాలన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఉందన్నారు. డెంగీ, మలేరియా కోసం అందుబాటులో ఉన్న ఆర్‌డీటీ కిట్ల నిల్వలకు సంబంధించిన రిజిస్టార్‌ను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీచేసి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో కల్యాణ్ చక్రవర్తి, వైద్యాధికారి వంశీకృష్ణ, తదితరులు ఉన్నారు.

మద్దిమడుగు క్షేత్రానికి బస్సు

దేవరకొండ డిపో నుంచి ప్రారంభం

6

మీ గడపకు మీ హెచ్‌ఎం..!

విద్యావ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యం

విద్యా కమిషన్ సభ్యుడు డాక్టర్ చారకొండ వెంకటేశ్వర్లు

నార్కట్‌పల్లి, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యమని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు డాక్టర్ చారకొండ వెంకటేశ్వర్లు అన్నారు. ఆ దిశగా విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి నేతృత్వంలోని కమిషన్ బృందం రాష్ట్రమంతా పర్యటించి అధ్యయనం చేస్తోందన్నారు. బుధవారం నార్కట్‌పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. తొలుత పాఠశాల తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసనాశక్తిని పరీక్షించారు. పాఠశాలల్లో కల్పించిన వసతులు, ప్రభుత్వం అందిస్తున్న విద్యా పథకాలు చేరుతున్నాయా? అంటూ విద్యార్థులను ఆరా తీశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కుప్ప కూలిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టితో విద్యా వ్యవస్థను పునర్నిర్మింపజేసే ఆలోచనలో భాగంగానే విద్యా కమిషన్ ఏర్పాటైందన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న అపోహలను తొలగించి వాటి పనితీరును మెరుగుపర్చేందుకు చేపట్టాల్సిన సంస్కరణలు, సూచనల కోసం విద్యాకమిషన్ సభ్యులం రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలు మొదలు ఉన్నత విద్యా సంస్థల వరకు సందర్శించి అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. ఉపాధ్యాయులు కూడా ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ ఫలితాలు సాధిస్తేనే ప్రభుత్వ పాఠశాలల మనుగడ సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో దాదాపు 70శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ విద్యా సంస్థల్లోనే ఉన్నారని వారిని ప్రభుత్వ పాఠశాలల బాట పట్టించడమే తమ ధ్యేయమన్నారు. మాతృభాషను గౌరవిస్తూనే ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కమిషన్ చేసిన సూచనల మేరకే ప్రభుత్వం దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలకు అవకాశం కల్పించిందని చెప్పారు. నార్కట్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్‌ను తెలంగాణా పబ్లిక్ స్కూల్ (టీపీఎస్)గా గుర్తించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో తొలి విడత పైలెట్ ప్రాజెక్టు కింద నాగర్‌కర్నూల్ జిల్లాలోని వంగూరు, పోల్కంపల్లి, రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్ల, మంచాల జడ్పీహెచ్‌ఎస్‌లను టీపీఎస్‌లుగా గుర్తించి నర్సరీ నుంచి ఇంటర్ వరకు విద్యా బోధన ప్రారంభించామన్నారు. వాటి ఫలితాల ఆధారంగా ప్రాధాన్యత క్రమంలో టీపీఎస్‌ల సంఖ్యను పెంచేలా ప్రభుత్వానికి సూచన చేస్తామన్నారు.

పాఠశాలలో తెలుగు, జీవశాస్త్ర బోధించే ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని హెచ్‌ఎం ఆయన దృష్టికి తేగా, స్పందించిన ఆయన డీఈవోతో మాట్లాడి రెండు పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో బొల్లారం భిక్షపతి, ఎంఈవో కూకుట్ల నర్సింహ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డీ.రాములు, సాయిబాబ, అల్తాఫ్ మహేశ్, వడ్డేపల్లి నాగరాజు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థుల అభ్యసనాశక్తిని పరిశీలిస్తున్న విద్యా కమిషన్ సభ్యుడు వెంకటేశ్వర్లు

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

దామరచర్ల, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొండ్రపోలు గ్రామంలోని రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేసి మాట్లాడారు. బీఆర్‌ఎస్ పదేళ్ల కాలంలో పేదలకు సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు పడ్డారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే పేదలకు పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, పేదలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్‌కార్డులు, సన్న బియ్యం పంపిణీ, రైతులకు రైతు భరోసా, రుణమాఫీ వంటి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



కొండ్రపోల్‌లో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

● యూరియా కోసం బారులు



యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు. యూరియా పంపిణీ చేస్తున్నారని సమాచారం అందుకున్న రైతులు జిల్లా వ్యాప్తంగా బుధవారం ఉదయాన్నే దుకాణాలు, పీఏసీఎస్ కేంద్రాల వద్ద బారులు తీరారు. నల్లగొండలోని డీవీకే రోడ్‌లో ఓ దుకాణం ఎదుట గంటల కొద్దీ రైతులు క్యూలైన్‌లో నిల్చొని యూరియా బస్తాలు కొనుగోలు చేశారు.

6

సాగర్ క్రస్ట్‌గేట్ల మూసివేత

మూసీ ప్రాజెక్టుకు తగ్గిన ఇన్‌ఫ్లో

6



తెలకంటిగూడెంలో ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో అశోక్‌రెడ్డి

ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

ఆర్డీవో అశోక్‌రెడ్డి

కనగల్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఆర్డీవో వై.అశోక్‌రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని తెలకంటిగూడెంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఆర్డీవో మాట్లాడుతూ అధికారుల సూచనలు పాటించి కొలతల ప్రకారం ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలన్నారు. ఇంటి స్థలం లేని పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ పరిధిలోని ప్రభుత్వ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ పద్మ, ఎంపీవో సుమలత, సర్వేయర్ సైదులు, కార్యదర్శి క్రాంతి, మాజీ సర్పంచ్ బోగిరి రాంబాబు, బిక్షపాటి మోహరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న నాగం వర్షిత్‌రెడ్డి

నేతన్నలను నిరక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం

నల్లగొండ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నేత కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి విమర్శించారు. నేతన్న పొదుపు పథకం ద్వారా అర్హుడైన ప్రతీ కార్మికుడికి న్యాయం చేయాలని కోరుతూ బుధవారం జౌళిశాఖ అధికారులకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పద్మానగర్ కాలనీ, పవర్‌లూమ్ కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, కార్మికులను ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో నేతన్నలను అయోమయానికి గురిచేస్తోందని, నిజమైన అర్హులను ఈ పథకంలో చేరకుండా ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో వెంకన్న, అనిల్‌కుమార్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌బియ్యాన్ని విక్రయించడం నేరం

చింతపల్లి, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): రేషన్‌బియ్యాన్ని దుకాణదారులు అధిక ధరకు కొనుగోలు చేయడం నేరమని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ ఎం.రఘునందన్ అన్నారు. చింతపల్లి మండలంలోని వీటీనగర్, గొడకొండ్ల, పోలేపల్లి రాంనగర్‌లోని పలు రేషన్ దుకాణాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్‌బియ్యం వ్యాపారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

కొండమల్లేపల్లి, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): వాహనదారులు నిబంధనలు పాటించాలని ఎస్ఐ అజ్మీరారమేష్ సూచించారు. బుధవారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తున్న ఆటోపై కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడిపినా, అతివేగంతో వాహనాలు నడిపినా, మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోలీసుల సూచనలు పాటించాలి

బీసన్న, సీఐ, డిండి రూరల్



నేరేడుగొమ్ము మండలం వైజాగ్‌కాలనీ కృష్ణా పరివాహక ప్రాంతం, డిండి ప్రాజెక్టు సందర్శనకు వచ్చే పర్యాటకులు పోలీస్‌శాఖ నిబంధనలు పాటించాలి. తాగి కృష్ణానదిలో స్నానాలకు దిగి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని డిండి రూరల్ సీఐ బీసన్న అన్నారు. పర్యాటకులకు ఆయన పలు సూచనలు చేశారు.

ఇంటర్వ్యూ Interview

(దేవరకొండ, ఆంధ్రజ్యోతి)

ఆంధ్రజ్యోతి: కృష్ణా పరివాహక ప్రాంతమైన వైజాగ్‌కాలనీ సందర్శనకు వచ్చే పర్యాటకులకు మీరిచ్చే సలహాలు, సూచనలు ఏమిటి?

సీఐ: ఇప్పటికే ఎస్పీ శరత్‌చంద్ర పవార్, ఏఎస్పీ మౌనికతో పాటు పోలీస్, రెవెన్యూ అధికారులు నేరేడుగొమ్ము మండలం వైజాగ్‌కాలనీ కృష్ణాపరివాహక ప్రాంత పర్యాటకులు, బోట్ల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశాం. మద్యం తాగి స్నానానికని కృష్ణానదిలో దిగి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని సూచించాం. పర్యాటకులు ఇష్టానురీతిగా కృష్ణా పరివాహక ప్రాంతానికి వెళ్లవద్దు. పోలీసుల సూచనలు తప్పకుండా పాటించాలి.

ఆంధ్రజ్యోతి: పర్యాటకులకు మరబోట్ల పర్యటనకు అనుమతి ఉందా?

సీఐ: పర్యాటకులకు బోట్లలో తిరిగేందుకు అనుమతి లేదు. బోట్ల నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా కృష్ణానదిలో తిప్పవద్దు.

ఆంధ్రజ్యోతి: ప్రాజెక్టుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారా?

సీఐ: నేరేడుగొమ్ము మండల కేంద్రంలో ఇప్పటికే సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాం. త్వరలో వైజాగ్‌కాలనీ కృష్ణాపరివాహక ప్రాంతంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేశాం. డిండి, కందుకూరు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం.

ఆంధ్రజ్యోతి: ఇసుక అక్రమ రవాణాపై ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

సీఐ: చందంపేట, డిండి ప్రాంతాలలోని వాగుల నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే వాగుల వద్ద నిఘా ఏర్పాటు చేశాం. పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: కృష్ణా పరివాహక ప్రాంతంలో ఎలాంటి చర్యలు చేపట్టనున్నారు?

సీఐ: కృష్ణా పరివాహక ప్రాంతంలో స్నానానికి వెళ్లవద్దని హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేశాం. పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. పర్యాటకులు నిబంధనలు పాటించి సహకరించాలి. ప్రమాదాలు చోటు చేసుకోకుండా గజ ఈతగాళ్లను కూడ ఆ ప్రాంతంలో ఏర్పాటు చేశాం.

ప్రజా సమస్యల పరిష్కారానికే 'జనహిత'

● ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

నేరేడుగొమ్ము, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికే జనహిత మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. నేరేడుగొమ్ము మండల కేంద్రంలో బుధవారం అధికారు లు, ప్రజాప్రతినిధులు, ప్రజలతో కలిసి మార్నింగ్‌వాక్ కార్యక్రమాన్ని ని ర్వహించారు. నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని అన్ని కాలనీల్లో పర్యటించి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెడుతు న్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించడం, ప్రజాక్షేత్రంలోకి అధికారులను తీసుకువెళ్లడం, ప్రజాహిత కార్యక్రమ ఉద్దేశ్యమని తెలిపా రు. పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి వివరించి అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామన్నారు. అనంతరం నేరేడుగొమ్ములోని గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉమాదేవి, ఎంపీడీవో వాణి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నగేష్, సీఐ బీసన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకసాని కృష్ణ, నాయకులు ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్, గడ్డం వెంకటయ్య, గిరి యాదయ్య, బస్వారెడ్డి, కొండల్‌రెడ్డి, పాపనాయక్, యుగేందర్‌రెడ్డి, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.



నేరేడుగొమ్ములో జనహిత మార్నింగ్‌వాక్‌లో ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండలో రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు

దేవరకొండ: దేవరకొండ మునిసిపాలిటీలోని అన్ని వార్డుల్లో రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. పట్టణంలోని రహదారిబంగ్లా ఎదుట ఉన్న రోడ్డును ఆయన పరిశీలించారు. రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. దేవరకొండలో రోడ్ల నిర్మాణానికి రూ.55కోట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే పలు కాలనీల్లో నిర్మాణాలు సాగుతున్నాయని, నాణ్యతాప్రమాణాలు పాటించి రోడ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట మునిసిపల్ ఏఈ రాజు, హనుమంతు వెంకటేష్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, కొర్ర రాంసింగ్, వెంకటేష్, శ్రీశైలం ఉన్నారు.

ఓటు హక్కు సురక్షితంగా ఉండాలి

ప్రజాస్వామ్యం బతికి ఉండాలంటే ఓటు హక్కు సురక్షితంగా ఉండాలని, ఒక వ్యక్తికి ఒకే ఓటు అనే రాజ్యాంగ సూత్రాన్ని పాటించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌దేనని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. బుధవారం దేవరకొండలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో తలపెట్టిన 'ఓటు చోరీ హఠావో - ప్రజాస్వామ్యం బచావో' రాష్ట్రపతికి పోస్టల్‌కార్డు ఉద్యమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఓటు చోరీ విధానాన్ని ఉపసంహరించుకోవాలని రాష్ట్రపతికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు యూనుస్, ఎన్ఎస్‌యూఐ కోఆర్డినేటర్ శ్రీకాంత్, నాయకులు రాంసింగ్, సైదులు పాల్గొన్నారు.

శోభాయాత్రకు సన్నాహాలు

(5వ పేజీ తరువాయి)

అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు చేస్తున్నారు. హాలియా, దేవరకొండ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే వాహనాలను ఈద్గా నుంచి మునుగోడు బైపాస్, ఐటీ హబ్ మీదుగా దారి మళ్లిస్తారు. మిర్యాలగూడ నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలను తిప్పర్తి, నకిరేకల్, నార్కట్‌పల్లి మీదుగా హైదరాబాద్ వైపు మళ్లిస్తారు. హైదరాబాద్ నుంచి మిర్యాలగూడకు వెళ్లే వాహనాలను నార్కట్‌పల్లి, నకిరేకల్, తిప్పర్తి మీదుగా హైదరాబాద్ వెళ్లేలా చూస్తారు. హైదరాబాద్ నుంచి హాలియా, దేవరకొండకు వెళ్లే వాహనాలను ఐటీ హబ్ నుంచి మునుగోడు రోడ్డు బైపాస్, ఈద్గా మీదుగా మళ్లిస్తారు. దేవరకొండ నుంచి మిర్యాలగూడకు వెళ్లే వాహనదారులను డీఈవో ఆఫీస్ నుంచి మళ్లించనున్నారు. నల్లగొండ పట్టణంలో తొమ్మిది అడుగులలోపు విగ్రహాలు వల్లభరావు చెరువులో నిమజ్జనం చేయనుండగా, అంతకు మించి ఎత్తు ఉన్న విగ్రహాలను 14వ మైలు వద్ద నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే జిల్లాలో ఉన్న అన్ని గణేశ్ మండపాలకు జియోట్యాగింగ్ చేసి వారికి కేటాయించిన నెంబర్లతో శోభయాత్రలో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.

శోభాయాత్రలో భక్తులు పాటించాల్సిన నిబంధనలు

- శోభాయాత్ర జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్ ఉంటుంది. ప్రజలు దానికి అనుగుణంగా వాహనాలను మళ్లించాలి.
- గణపతి విగ్రహాలను తీసుకెళ్లే వాహనాలను చెకప్ చేయించుకోవాలి.
- మద్యం తాగి వాహనాలను నడపకూడదు. వాహనాలు నడిపే వారికి పోలీసులు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహిస్తారు.
- డీజేలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు. టపాకాయలు కాల్చవద్దు. మహిళలు విలువైన వస్తువులు ధరించకుండా ఉంటే మేలు.
- ఊరేగింపుల్లో చిన్న పిల్లలు తప్పిపోయే అవకాశం ఉంటుంది. తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి.
- నిమజ్జనం జరిగే ప్రాంతాలైన చెరువులు, కాల్వల వద్దకు చిన్న పిల్లలను అనుమతించరు.
- మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తే పోలీసులు చర్యలు తీసుకుంటారు. ఆకతాయిలపై షీటీం బృందాలు నిఘా ఉంటుంది.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

● ఎస్పీ శరత్ చంద్రపవార్



జిల్లాలో గణేశ్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వా తావరణంలో నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అందుకోసం పోలీస్‌శాఖ ప్రత్యేకంగా నిర్వాహకులకు ఇప్పటికే పలు సూచనలు చేసింది. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. నిబంధనల సందర్భంగా డీజేలు, సౌండ్ సిస్టమ్‌లు, బాణసంచాలు కాల్చడం వంటివి చేయకూడదు. ముఖ్యంగా నిమజ్జన సమయంలో సంయమనం పాటించాలి. నిఘా నీడలో శోభాయాత్రను నిరంతరం పర్యవేక్షిస్తాం.

ఎరువుల వాడకంపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఐపీఎల్ కంపెనీ ప్రతినిధులు

దామరచర్ల, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండ్రపోల్ గ్రామంలో రైతులకు సమతుల్య ఎరువుల వాడకంపై ఐపీఎల్ కంపెనీ ప్రతినిధులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త ఎ.కిరణ్ మాట్లాడుతూ నత్రజని ఎరువులను ఒకేసారి కాకుండా మూడు దఫాలుగా వరి పంటలో వేయాలని సూచించారు. వరిలో నేరుగా విత్తడం, నీటి యాజమాన్య పద్ధతులు, నానో యూరియా, డీఏపీల వాడకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇఫ్కో మేనేజర్ ఎ.వెంకటేష్, మేనేజర్ మురళి, సునీల్‌రెడ్డి, కటికం జనార్ధన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

దామరచర్ల, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి భైరం దయానంద్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న పంచాయతీ కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. వెంటనే అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్మికులు ఎడి.జైరుద్దీన్, అంకెపాక సైదులు, పాతులోతు విజయ్‌కుమార్, సైదులు, సుందరమ్మ పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆర్గాన్ డొనేషన్ చైర్మన్‌గా భాస్కర్



నియామకపత్రం అందుకుంటున్న విజయభాస్కర్

మిర్యాలగూడటౌన్, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): వాసవీ క్లబ్ ఆర్గాన్, బాడీ, ఐ డొనేషన్ చైర్మన్‌గా పట్టణానికి చెందిన మిట్టపల్లి విజయభాస్కర్‌ను నియమిస్తూ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుళ్ల రామకృష్ణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ ఆర్గాన్ డొనేషన్‌లో రాష్ట్రం ముందంజలో ఉండటం గొప్ప విషయమన్నారు. మానవ శరీరంలోని అవయవాలకు ప్రత్యామ్నాయం లేదని, అవసరానికి అవయవాలు అందక వందలాది మంది మృత్యువాత పడుతున్నారని చేశారు. ఐ, బాడీ, ఆర్గాన్ దానంపై ప్రజలకు అవగాహన పెంచేందుకు కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన క్లబ్ సీనియర్లకు కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ సభ్యులు విజయభాస్కర్-జ్యోతి దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యాద నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, సబ్‌కలెక్టర్ నారాయణఅమిత్

మిర్యాలగూడ, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలుచేస్తోందని అన్నారు. వాటిని లబ్ధిదారులకు అందజేయాని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే వారంవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సమస్యలపై త్రిపురారానికి సంబంధించి 4, దామరచర్ల 2, పెద్దవూర 1, మిర్యాలగూడ 4, వేములపల్లి 1, మిర్యాలగూడ ఎంపీడీవో 3, నల్లగొండ డీఆర్‌డీవో, మిర్యాలగూడ, సబ్‌కలెక్టర్‌కు సంబంధించి ఒక్కొక్క దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపి పరిష్కారమయ్యేలా చూస్తామని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో శర్మ తదితరులు పాల్గొన్నారు.

పంట వచ్చింది.. ఫ్యాక్టరీ రాలే!

(5వ పేజీ తరువాయి)

ప్లాంట్ నిర్మాణం పూర్తయితే ఉమ్మడి జిల్లాలోని నల్లగొండ, సూర్యాపేట జిల్లాల ఆయిల్‌పామ్ రైతుల నుంచి ఈ సంస్థ గెలలను కొనుగోలు చేస్తుంది. యాదాద్రి జిల్లాకు సంబంధించి ఆయిల్ పామ్ మార్కెటింగ్‌ను ఆయిల్‌ఫెడ్ సంస్థ పర్యవేక్షిస్తోంది. సిద్దిపేట జిల్లాలో నిర్మితమయ్యే ప్లాంటుకు యాదాద్రి జిల్లా నుంచి గెలలను విక్రయించేలా ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రస్తుతం మండలాల్లో సేకరణ కేంద్రాలు

ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని జిల్లాలో సరైన సమయంలో ప్రారంభించకపోవడం, ఈ ఏడాది స్వల్ప పరిమాణంలో దిగుబడులు రావడం మొదలవడంతో పతంజలి సంస్థనే రైతుల నుంచి గెలలు కొనుగోలు చేస్తోంది. అందుకు ప్రతీ మండల కేంద్రంలో సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసింది. ప్రభుత్వం అక్కడే రైతుల నుంచి గెలలను కొనుగోలు చేసి ఖమ్మం జిల్లాలోని దమ్మపేట పామాయిల్ ఫ్యాక్టరీకి తరలిస్తోంది. యాదాద్రి జిల్లా నుంచి ఆయిల్‌ఫెడ్ కొనుగోళ్లు చేస్తోంది. ప్రస్తుతం గెలల ధర మెట్రిక్‌టన్నుకు రూ.19,107 ఉండగా, ఆగస్టు వరకు ఈ ధర రూ.18052గా ఉంది. ఈ నెలలో ధర పెరగడంతో రైతులకు కొంత ఊరట కలిగింది.

ఉమ్మడి జిల్లాలో మొదలయిన దిగుబడులు

ఉమ్మడి జిల్లాలో నాలుగేళ్ల క్రితం సాగు చేసిన ఆయిల్‌పామ్ తోటల నుంచి దిగుబడులు మొదలయ్యాయి. ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో 14వేల ఎకరాలు, సూర్యాపేటలో 4 వేల ఎకరాలు, యాదాద్రి జిల్లాలో 5వేల ఎకరాలు కలిపి మొత్తం 23వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగవుతోంది. అందులో దాదాపు 5వేల ఎకరాల్లో ఈ ఏడాది దిగుబడి మొదలైంది. లేత తోటలు కావడంతో ఎకరాకు 3 నుంచి 4 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తోందని ఉద్యానశాఖ అధికారులు, రైతులు తెలిపారు.

సేకరణ కేంద్రాల వద్ద కొనుగోళ్లు చేస్తున్న పతంజలి సంస్థ రెండు రోజుల్లో చెల్లింపులు కూడా చేస్తోందని రైతులు చెబుతున్నారు. ప్లాంట్ కూడా స్థానికంగా ఏర్పాటు చేస్తే మరింత ధర వచ్చే అవకాశం ఉంటుందని, అదేవిధంగా రైతులకు సైతం శాశ్వతంగా మార్కెటింగ్ ఇబ్బందులు ఉండవనే భరోసా లభిస్తుందని, ప్లాంట్ ఏర్పాటుపై ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

రేషన్ సక్రమంగా అందించాలి : జైవీర్‌రెడ్డి



నూతన రేషన్‌షాపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

తిరుమలగిరి(సాగర్), సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేస్తున్న రేషన్ సరుకులను పేదలకు సక్రమంగా అందించేలా చూడాలని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో బుధవారం నూతనంగా మంజూరైన రేషన్ దుకాణాన్ని అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం మండల కేంద్రంలో సుమారు రూ.10లక్షల నిధులతో చేపడుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. పనులను నాణ్యతతో చేయాలని సూచించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన మెయిన్ సెంటర్‌లోని వినాయక విగ్రహం వద్ద ఆయన ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, ఇన్‌చార్జి తహసీల్దార్ అనిల్‌కుమార్, మత్స్యకార్మిక సొసైటీ చైర్మన్ పిట్టల కృష్ణ, నాయకులు శాగం రాఘవరెడ్డి, ఆవుల నాసర్‌రెడ్డి, సైదులుయాదవ్, నాగిరెడ్డి, నగేష్‌నాయక్, చిట్టి, భాస్కర్‌రెడ్డి, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

● పొలంలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు పాముకాటుకు గురై మృతి చెందిన గోడుమడక గ్రామానికి చెందిన బూడిద ధనమ్మ కుటుంబాన్ని బుధవారం ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి పరామర్శించారు. ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించి పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, నాయకులు కొండలు, పాండు, వెంకట్ పాల్గొన్నారు.

యూరియా అందించి రైతులను ఆదుకోవాలి



పీఏసీఎస్ వద్ద మాట్లాడుతున్న చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడరూరల్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రైతులకు సరిపడా యూ రియా అందించి వారిని ఆదుకోవాలని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పీఏసీఎస్ వద్ద బుధవారం ఆయన మాట్లాడారు. యూరియా కోసం పీఏసీఎస్ వద్దకు వెయ్యి మంది రైతులు వస్తే కేవలం 400 బస్తాలను మాత్రమే అందిస్తామనడమేమిటని ఆ యన ప్రశ్నించారు. గంటల తరబడి క్యూలో రైతులు నిల్చొంటే కేవలం ఒక్కో రైతుకు ఒక్క బస్తా మాత్రమే ఇస్తామని అధికారులు చెప్పడంపై ఆయన ఆగ్ర హం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుబంధు, రైతుబీమా అందించడంలో విఫలమైందని, ఇప్పుడు రైతులకు సరిపడా యూరియా అందించకుండా మోసం చేస్తుందని ఆరోపించారు. రైతు వ్యతిరేక ప్రభుత్వమని కాంగ్రెస్ మరోసారి ని రూపించుకుందన్నారు.

ఏఐపై అవగాహన పెంచుకోవాలి

మిర్యాలగూడ టౌన్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఆర్టిఫిసీయల్ ఇంటలిజెన్స్‌పై అవగాహన పెంచుకోవాలని గాంధీపార్కు ప్రభుత్వ పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు పెద్దపంగ ప్రవీణ్ అన్నారు. పాఠశాల విద్యార్థులకు ఏఐ, డిజిటల్ పాఠ్యాంశాలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న విద్యా విధానాల గురించి ప్రతి విద్యార్థి తప్పక తెలుసుకోవాలన్నారు. అన్ని విభాగాల్లోకి మానవ రహిత సేవలు అందుబాటులోకి వస్తున్న తరుణంలో విద్యార్థులు బట్టీ విధానానికి స్వస్తి పలికి స్వీయ ప్రాజెక్టులు రూపొందించే విధంగా తయారు కావాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కురువా, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

నిడమనూరు, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని తహసీల్దార్ జంగాల కృష్ణయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగించడంతో పాటు దేహ దారుఢ్యం పెంపొందించేందుకు దోహదం చేస్తాయన్నారు. విద్యార్థులు క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అధికారులు కబడ్డీ ఆడి విద్యార్థుల్లో ఉత్తేజం నింపారు. కార్యక్రమంలో ఎంఈవో లావూరి వెంకన్న, ఎస్ఐ ఉప్పు సురేష్, కాంప్లెక్స్ హెచ్ఎం గౌతమ్, పీడీలు నాగభూషణం, షరీఫ్, లచ్చయ్య, పీఈటీలు బెజవాడ గిరి, నాగమణి, ఉపాధ్యాయులు కంచి సైదులు, రెబ్బ శ్రీనివాస్, రవీందర్, లక్ష్మీనికుమార్ తదితరులు పాల్గొన్నారు.



వేములపల్లి : క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, ఎస్ఐ వెంకటేశ్వర్లు

క్రీడలతో శారీరక దృఢత్వం

వేములపల్లి: విద్యార్థి దశ నుంచే క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వం పెరుగుతుందని ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం ఏర్పాటు చేసిన అండర్-14, 17 మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ఎంఈవో లక్ష్మణ్‌నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బూరుగు రమేష్, సత్యనారాయణ, ప్రసాద్, పీడీలు వెంకట్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, అనిల్‌కుమార్, సుమన్, పుల్లయ్య, వసీమా, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభ కలిగిన క్రీడాకారులను తీర్చిదిద్దాలి

తిరుమలగిరి(సాగర్): మండలంలో ప్రతిభ కలిగిన విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని ఎంఈవో కె.శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీల వల్ల వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించేందుకు దోహదం చేస్తుందన్నారు. పాఠశాల స్థాయిలో విద్యతో పాటు ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యమిస్తుందని అన్నారు. సమావేశంలో ఎస్‌జీఎఫ్ నియోజకవర్గ కన్వీనర్‌గా ఎన్నికైన పీడీ సత్యనారాయణను పలువురు అభినందించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి విమల, డివిజన్ మాజీ సెక్రటరీలు కోడుమూరు వెంకటరామిరెడ్డి, శోభారాణి, నారాయణరెడ్డి, యుగంధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కరుణారెడ్డి, శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు.



నిడమనూరు: పోటీలను ప్రారంభిస్తున్న తహసీల్దార్ కృష్ణయ్య, చైర్మన్ సత్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో కె.శ్రీనివాస్

సినిమా గైడ్ : మిర్యాలగూడ: శ్రీనివాస : కొత్తలోక, వెంకటేశ్వర: సుందరకాండ రాఘవ: కూలీ, విట్రోస్: కొత్తలోక, బ్రహ్మండ, సుందరకాండ, దేవరకొండ : మనోజ్ : వార్ 2 మైత్రి వెంకటేశ్వర : కూలీ